


గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అపశృతి

PCW తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd




రిపబ్లిక్ డే వేళ అన్నదాతకు గుడ్‌న్యూస్..

Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 27 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 06 రూ - 03/- శనివారం 27 జనవరి 2024

## రంగుల తలపాగా ధరించిన మోదీ



**పిసిడబ్ల్యూ న్యూస్/ఢిల్లీ:** గణతంత్ర వేడుకల్లో ప్రధాని నరేంద్ర మోదీ ధరించే తలపాగా ఎప్పుడూ వార్తల్లోకి వస్తూ ఉంటుంది. ప్రతి ఏటా రిపబ్లిక్ డే నాడు ఒక విభిన్నమైన తలపాగా ధరించడం ప్రధానికి అలవాటు. గత ఏడాది జోధ్ పురి పక్రంగి తలపాగా ధరించారు. ఈసారి ఆయన తెల్లటి కుర్తా పైజామా ధరించి, గోధుమ రంగు నెహ్రూ జాకెట్‌ను వేసుకున్నారు. ఇక ఈసారి రంగు రంగుల తలపాగా ధరించి, ప్రత్యేకంగా కనిపించారు. గణతంత్ర దినోత్సవం నాడు ఆయన మొదట నేరుగా యుద్ధవీరుల స్మారక స్థూపం వద్దకు వచ్చి నివాళులు అర్పించారు. రిపబ్లిక్ డే వేడుకలు జరుగుతున్న కర్తవ్యపథ్‌కు వెళ్లారు.

# మన రాజ్యాంగం ఎంతో మహోన్నతమైంది: గవర్నర్



**పిసిడబ్ల్యూ న్యూస్/హైదరాబాద్:** మన రాజ్యాంగం ఎంతో మహోన్నతమైందని, మన రాజ్యాంగ నిర్మాతలు ముందుచూపుతోనే వ్యవహరించారని గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ తెలిపారు. నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్‌లో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. గవర్నర్‌కు సిఎం రేవంత్ రెడ్డి, సిఎస్, అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. పోలీసులు సైనికుల నుంచి గవర్నర్ గౌరవ వందనం స్వీకరించారు. జాతీయ పతాకం ఆవిష్కరించిన అనంతరం గవర్నర్ ప్రసంగించారు. అన్ని వర్గాల ఆశలు, ఆశయాల సాధనకు రాజ్యాంగం తోడ్పడిందని పేర్కొన్నారు. మన దేశం భిన్న జాతులు, మతాలు, కులాల సమూహారం అని గవర్నర్ తెలిపారు. అందరినీ ఐక్యం చేసి ఒకే జాతిగా నిలబెట్టిన ఘనత రాజ్యాంగానిదేనని, రాజ్యాంగం మార్గదర్శకత్వంలో ముందుకెళ్లడం గర్వించదగ్గ విషయమని స్పష్టం చేశారు.రాజ్యాంగ నిర్మాతలకు, దేశ ప్రజలకు ఈ ఘనత దక్కుతుందని, రాజ్యాంగా స్ఫూర్తికి భిన్నంగా పాలకులు వ్యవహరిస్తే ప్రజలు ఊరుకోరని, పోరాటాలు, తీర్పుల ద్వారా అధికారాన్ని నియంత్రించే శక్తి ఇచ్చిందని, రాజ్యాంగం ఇచ్చిన హక్కుల ద్వారానే తెలంగాణను ప్రజలు సాధించుకున్నారని గవర్నర్ తెలిపారు. బడుగుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, గడిచిన పదేళ్లలో రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా పాలకులు వ్యవహరించారని మండిపడ్డారు. నియంతృత్వ ధోరణితో వెళ్లడాన్ని తెలంగాణ సమాజం సహించదని, ఎన్నికల్లో తీర్పు ద్వారా నియంతృత్వ ధోరణికి చరమగీతం పాడారని తెలంగాణలో ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నామని గవర్నర్ తెలిపారు. అహంకారం, నియంతృత్వం చెల్లదని విస్పష్టమైన తీర్పు ఇచ్చారని, విధ్వంసానికి గురైన వ్యవస్థలను పునర్ నిర్మాణం చేసుకుంటామని వివరణ ఇచ్చారు.

### న్యాయసూత్రాలు, రాజ్యాంగ సాంప్రదాయాలు

## అన్ని పార్టీలకు ఒకేలా ఉండాలి: హరీశ్ రావు



**పిసిడబ్ల్యూ న్యూస్/సిద్దిపేట:** కాంగ్రెస్, బీజేపీల రహస్య మైత్రి మరోసారి బయపటపడిందని మంత్రి హరీశ్ రావు అన్నారు. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీల నియామకంతో ఇరు పార్టీల మధ్య ఉన్న అవగాహన బట్టబయలైదని విమర్శించారు. బీజేపీ అజెండా మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తున్నదని చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి మేలు చేసేలా గవర్నర్ తమిళిసై పనిచేస్తున్నారని ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సిఫారసు చేసిన అభ్యర్థులను పార్టీల్లో ఉన్నారంటూ ఎమ్మెల్సీలుగా నియమించేందుకు గవర్నర్ నిరాకరించారని చెప్పారు. ఇప్పుడు కాంగ్రెస్ ఏకంగా ఒక పార్టీ అధ్యక్షుడిని సిఫారసు చేస్తే ఆమోదించారని తెలిపారు. ఇది ద్వంద్వ నీతి కాదా, కాంగ్రెస్ అనుకూలంగా వ్యవహరించడం కాదా అని ప్రశ్నించారు.గతంలో క్రీడా, సాంస్కృతిక, విద్యా, సామాజిక, సేవా రంగాల్లో కృషి చేసిన వారిని బీఆర్ఎస్ ప్రభుత్వం ఎమ్మెల్సీలుగా సిఫారసు చేసింది. అప్పుడు రాజకీయ కారణాలతో ఆమెదించలేదు. ఇప్పుడు ఎందుకు ఆమెదించారని వెల్లడించారు. న్యాయసూత్రాలు, రాజ్యాంగ సాంప్రదాయాలు అన్ని పార్టీలకు ఒకేరకంగా ఉండాలన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ గవర్నర్ తేడా చూపిస్తున్నారని వెల్లడించారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీలు కలిసి బీఆర్ఎస్‌ను అణగదొక్కేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ కుట్రలో గవర్నర్ భాగస్వామి కావడం దురదృష్టకరమని చెప్పారు.

## త్వరలోనే నేనూ ప్రజల్లోకి వస్తా.. : కేసీఆర్

**పిసిడబ్ల్యూ న్యూస్/హైదరాబాద్:** త్వరలోనే ప్రజల్లోకి వస్తానని భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రకటించారు. కేసీఆర్ అధ్యక్షతన ఎర్రవెల్లిలోని వ్యవసాయక్షేత్రంలో శుక్రవారం బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిగింది. ఈ నెల 31 నుంచి పార్లమెంట్ సమావేశాలు జరుగనున్న విషయం తెలిసిందే. ఫిబ్రవరి ఒకటిన కేంద్రం పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశపెట్టనున్నది. ఈ సందర్భంగా కేసీఆర్ బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ సమావేశం నిర్వహించారు. భేటీకి రాజ్యసభ, లోక్‌సభ ఎంపీలతో పాటు వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు హాజరయ్యారు.సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై ఎంపీలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆశలు బీఆర్ఎస్ ఎంపీలపైనే ఉందన్నారు. అధికారంలో లేకపోయినా రాష్ట్రం కోసం పని చేసేది బీఆర్ఎస్ మాత్రమేనన్నారు. పార్లమెంట్‌లో బీఆర్ఎస్ గళం బలంగా వినిపించాలని సూచించారు. రాష్ట్ర హక్కులు, ప్రయోజనాల కోసం పోరాడాలన్నారు. విభజనచట్టం ప్రకారం రాష్ట్రానికి రావాల్సిన వాటిపై ప్రశ్నించాలన్నారు. కృష్ణాబోర్డుకు ప్రాజెక్టులు అప్పగిస్తే తెలంగాణకు నష్టం జరుగుతుందన్నారు. ఆపరేషన్ మ్యానువల్, ప్రోట్రోకాల్ లేకుండా ప్రాజెక్టులు ఎలా తీసు



కుంటారన్నారు.బీఆర్ఎస్ క్షేత్రస్థాయిలో బలంగా ఉందని, ఎవరితోనూ సంబంధం లేకుండా గట్టిగా పోరాడుదాం అని పిలుపునిచ్చారు. త్వరలోనే తాను సైతం ప్రజల్లోకి వస్తానని చెప్పారు. సమావేశం అనంతరం రాజ్యసభలో బీఆర్ఎస్ నేత కే కేశవ రావు మాట్లాడుతూ.. విభజనచట్టంలోని హామీలపై పార్లమెంట్‌లో మాట్లాడుతామన్నారు. కృష్ణాబోర్డు ప్రాజెక్టుల అప్పగింత అంశాన్ని పార్లమెంట్‌లో లేవనెత్తుతామన్నారు. రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాన్ని పార్లమెంట్‌లో ప్రస్తావిస్తామన్నారు. తెలంగాణ గళం, బలం, దళం బీఆర్ఎస్సేనని ఎంపీ రంజిత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రం కోసం ఏం చేయాలో కేసీఆర్ దిశానిర్దేశం చేశారన్నారు.

## కరీంనగర్ నుండే బీజేపీ పార్లమెంట్ ఎన్నికల శంఖారావం.. బండి సంజయ్

**పిసిడబ్ల్యూ న్యూస్/హైదరాబాద్:** పార్లమెంట్ ఎన్నికల శంఖారావాన్ని కరీంనగర్ నుండే పూరించబోతున్నామని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ చెప్పారు. అందులో భాగంగా ఈనెల 28న కరీంనగర్ లోని ఎస్సారార్ కళాశాల మైదానంలో 10 నుండి 20 వేల మంది బీజేపీ కార్యకర్తలతో పార్లమెంట్ నియోజకవర్గ కార్యకర్తల సమ్మేళనం నిర్వహించబోతున్నామన్నారు. ఈరోజు సాయంత్రం ఎస్సారార్ కళాశాలకు విచ్చేసిన బండి సంజయ్ ఎల్లుండి అమిత్ షా ముఖ్య అతిథిగా హాజరయ్యే కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ కార్యకర్తల సమ్మేళనానికి సంబంధించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. పనులను పరిశీలించారు. కేంద్ర హెూంమంత్రి రాకను పురస్కరించుకుని పార్టీ నాయకులతోపాటు జిల్లా అధికారులు, పోలీసు యంత్రాంగంతోనూ చర్చించారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూకేంద్ర హెూంమంత్రి అమిత్ షా ఎల్లుండి తెలంగాణకు వస్తున్నారు. మూడు క్లస్టర్ మీటింగుల్లో పాల్గొంటారు. ఎలక్షన్ మేనేజ్ మెంట్ మీటింగ్ లో పాల్గొంటారు. వీటితోపాటు చారిత్రక కట్టడాలను సందర్శిస్తారన్నారు. అందులో భాగంగా ఈనెల 28న ఉదయం పాలమూరులో క్లస్టర్ మీటింగ్ లో అమిత్ షా పాల్గొంటారన్నారు. ఆ తరువాత మధ్యాహ్నం ఒంటి గంటకు కరీంనగర్ చేరుకుని కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ కార్యకర్తల సమ్మేళనంలో పాల్గొంటారన్నారు. 10 వేల నుండి 20 వేల మంది కార్యకర్తలు ఈ సమ్మేళనంలో పాల్గొంటారు. పార్లమెంట్ ఎన్నికలపై కార్యకర్తలకు మార్గదర్శనం చేస్తారన్నారు. ఇక్కడి నుండే ఎన్నికల శంఖారావం పూరించనున్నారు. కాబట్టి ఈ సమ్మేళనానికి ప్రతి ఒక్క కార్యకర్త హాజరై విజయవంతం చేయాలని కోరుతున్నానన్నారు.కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపు కోసం పకడ్బందీ వ్యూహంతో ముందుకు వెళుతున్నాం. కేంద్ర ప్రభుత్వం ఏ గ్రామానికి ఎన్ని నిధులు ఇచ్చింది ? ఏయే అభివృద్ధి కార్యక్రమాలు చేస్తోందనే అంశంపై పూర్తి వివరాలను గ్రామాల వారీగా వివరిస్తామన్నారు. ఫిబ్రవరి 5 నుండి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో యాత్ర



ప్రారంభిస్తున్నానన్నారు. గ్రామాల్లో పాదయాత్ర చేస్తా. సమయాభావాన్ని దృష్టిలో పెట్టుకుని ఒక గ్రామం నుండి మరొక గ్రామానికి వెళ్లేటప్పుడు మాత్రం వెహికల్ లో వెళతానని, దాదాపు 20 రోజులపాటు యాత్ర కొనసాగిస్తానన్నారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని మేజర్ గ్రామ పంచాయతీల్లో పాదయాత్ర చేసి ప్రజలను కలుస్తా కేంద్రం చేసిన కార్యక్రమాలను ఇంటింటికీ వివరిస్తానన్నారు.గవర్నర్ పై బీఆర్ఎస్ నేతలు చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ...బీఆర్ఎస్ పార్టీనే ప్రజలు రద్దు చేశారు. గవర్నర్ వ్యవస్థను అవమానపర్చిన

వివరాలు 2లో

## గవర్నర్ పక్షపాత వైఖరిని ప్రజలు గమనిస్తున్నారు: కేటీఆర్

**పిసిడబ్ల్యూ న్యూస్/హైదరాబాద్:** గవర్నర్ వ్యవహరిస్తున్న పక్షపాత వైఖరిని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఉద్యమం కోసం కొట్లాడిన దాసోజు శ్రవణ్, ఎరుకల సామాజిక వర్గానికి చెందిన సత్యనారాయణను గత ప్రభుత్వం ఎమ్మెల్సీలుగా నామినేట్ చేస్తే.. రాజకీయపరమైన సంబంధాలు ఉన్నాయని చెప్పి వారి అభ్యర్థిత్వాన్ని గవర్నర్ తిరస్కరించారని విమర్శించారు. కానీ ఇప్పుడు ఒక పార్టీ అధ్యక్షులుగా ఉన్న కోదండరాంను ఎలా ఆమోదిస్తున్నారని ప్రశ్నించారు. ప్రభుత్వం నుంచి లెటర్ రాగానే ఆగమేఘాల మీద ఎలా సంతకం చేశారో గవర్నర్ చెప్పాలని డిమాండ్ చేశారు. 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా తెలంగాణ భవన్‌లో జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న శ్రవణ్, సామాజిక ఉద్యమంలో పాల్గొన్న సత్యనారాయణకు రాజకీయ నేపథ్యం అడ్డంకి అయితే ఎన్నికల్లో పోటీచేసిన కోదండరాంను ఏరకంగా ఆమోదించారో ప్రజలకు గవర్నర్ వివరించాలన్నారు. రాష్ట్ర ప్రజలు ఇచ్చే జీతంతో గవర్నర్ పనిచేస్తున్నారని, రాజ్‌భవన్ నడుస్తున్నదన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని చెప్పారు.గవర్నర్ సీఎం రేవంత్ రెడ్డికి బాధ్యులు కాదని రాష్ట్ర ప్రజలకు బాధ్యులనే విషయం గుర్తుంచుకోవాలని హితవుపలికారు. నాడు కనిపించిన రాజకీయ నేపథ్యానికి ఉన్న అభ్యంతరాలు నేడు ఎందుకు కనిపించడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్, బీజేపీకి ఉన్న ఫెవికాల్ బంధం మేరకు నిర్ణయం తీసుకున్నారా అనే విషయం చెప్పాలన్నారు. ఈ నామినేషన్ల అంగీకారం కాంగ్రెస్, బీజేపీ



కుమ్మక్కును తెలియజేస్తుందని చెప్పారు.

### సర్పంచుల పదవీకాలం పొడిగించాలి..

సర్పంచుల పదవీకాలం పొడిగించాలని డిమాండ్ చేశారు. ప్రజల తరఫున ఎన్నికైన సర్పంచుల పదవీకాలం పొడగించాలి.. కానీ ప్రత్యేక ఇన్‌చార్జీలను పెట్టవద్దొన్నారు. ప్రజాపాలన అంటే ప్రజలతో ఎన్నికైన ప్రజాప్రతినిధులు

వివరాలు 2లో

# రిపబ్లిక్ డే వేళ అన్నదాతకు గుడ్‌న్యూస్..

- రూ.2 లక్షల రైతు రుణమాఫీపై కీలక అప్డేట్
- రిపబ్లిక్ డే వేళ అన్నదాతకు గుడ్‌న్యూస్
- రూ.2 లక్షల రైతు రుణమాఫీపై కీలక అప్డేట్
- బ్యాంకర్లతో చర్చలు జరుగుతున్నాయన్న గవర్నర్



**పిసిడబ్ల్యూ న్యూస్/హైదరాబాద్** త్వరలో రైతు భరోసా కింద నిధులు విడుదల చేస్తామని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. పంట పెట్టుబడి సాయం కింద అందించే సొమ్మును త్వరలోనే రైతుల ఖాతాల్లో జమ చేస్తామని చెప్పింది. తాజాగా.. రిపబ్లిక్ డే వేడుకల వేల అన్నదాతకు మరో గుడ్‌న్యూస్. కాంగ్రెస్ ఎన్నికల హామీలో ఇచ్చిన రూ.2 లక్షల రైతు రుణమాఫీపై గవర్నర్ కీలక ప్రకటన చేశారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన రిపబ్లిక్ డే వేడుకల్లో పాల్గొన్న ఆమె.. తన ప్రసంగాన్ని చదివి వినిపించారు. తెలంగాణ రైతులు ఎంతగానో ఎదురుచూస్తున్న రూ.2 లక్షల రుణమాఫీపై కీలక ప్రకటన చేశారు. రైతుల సంక్షేమానికి కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన మాటకు కట్టుబడి ఆ దిశగా చర్యలు చేపడుతోందన్నారు. రూ.2 లక్షల రుణమాఫీకి సంబంధించి బ్యాంకులతో సంప్రదింపులు జరుగుతున్నాయని తెలిపారు. ఒక పద్ధతి ప్రకారం రూ.2 లక్షల రుణమాఫీ పూర్తి చేయడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని చెప్పారు.పంట పెట్టుబడి సాయం కోసం రైతు భరోసా పథకాన్ని కూడా సంపూర్ణంగా అమలు చేయడానికి ప్రభుత్వం కసరత్తు చేస్తోందని చెప్పారు. ఇప్పటికే చిన్న, సన్నకారు రైతుల ఖాతాలలో రైతు భరోసా నిధులు జమ అయ్యాయని.. మరికొన్ని రోజుల్లో మిగిలిన రైతులకు రైతు భరోసా డబ్బులు అందుతాయన్నారు. వరంగల్ డిక్లరేషన్‌లో రైతులకు ఇచ్చిన హామీల అమలుకు ప్రభుత్వం కార్యచరణతో పని చేస్తోందని చెప్పారు. రైతుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందని మరోసారి గవర్నర్ స్పష్టం చేశారు.

## కరీంనగర్ నుండే బీజేపీ పార్లమెంట్ ఎన్నికల శంఖారావం: బండి సంజయ్

(మొదటి పేజీ తరువాయి)

మూర?త్వపు పార్టీ బీఆర్ఎస్ అన్నారు. ఒక మహిళా గవర్నర్ ను అసెంబ్లీలో మాట్లాడనీయకుండా అవమానించారన్నారు. గవర్నర్ పర్యటనలకు ప్రోటోకాల్ పాటించలేదు. అధికారులను కూడా గవర్నర్ వద్దకు వెళ్లనీయలేదన్నారు. రాజ్యాంగానికి విరుద్ధంగా వ్యవహరించిన పార్టీ బీఆర్ఎస్. అందుకే ప్రజలు కేసీఆర్ కుటుంబాన్ని ప్రజలు తిరస్కరించారన్నారు. వాళ్ల అహంకారం తగ్గలేదు. ఇంకా అధికారంలో ఉన్నామనే భ్రమల్లోనే ఉన్నారన్నారు.గవర్నర్ అంటే రబ్బర్ స్టాంపులా ఉండాలనుకుంటున్నారు. రాజ్యాంగానికి లోబడి పనిచేసే వాళ్లు వాళ్లకు పనికిరారు. రాజ్యాంగాన్నే మార్చాలని అంబేద్కర్ ను అవమానించారన్నారు. ప్రపంచంలో అత్యున్నత ప్రజాస్వామిక దేశం ఏదంటే ఠక్కున ఇండియా పేరే చెబుతారంటే.. మన రాజ్యాంగం ఎంత గొప్పదో అర్థం చేసుకోవాలన్నారు.ప్రపంచంలో అనేక దేశాలు తమ తమ రాజ్యాంగాలను మార్చుకున్నాయి.. కానీ భారత్ మాత్రం రాజ్యాంగాన్ని 105 సార్లు సవరించినా మౌలిక స్వరూపాన్ని మాత్రం మార్చకుండా చెక్కుచెదరకుండా ఉన్న గొప్పతనం మన రాజ్యాంగానిద్దేనన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీది మూడో స్థానమే ఇంకా గుండా గిరి చేస్తాం.. ఇష్టమొచ్చినట్లు మాట్లాడతామంటే ప్రజలు బీఆర్ఎస్ నేతలపై తిరుగుబాటు చేస్తారు జాగ్రత్త అని బండి సంజయ్ అన్నారుద.

## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అపశృతి



**పిసిడబ్ల్యూ న్యూస్/ములుగు:** జిల్లాలో ఎస్‌సి వాడలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అపశృతి చోటుచేసుకుంది. రిపబ్లిక్ డే సందర్భంగా జెండా కడుతుండగా విద్యుత్ తీగలు తాకి ఇద్దరు యువకులు చనిపోయారు. మరో యువకుడు చక్రి తీవ్రంగా గాయపడడంతో ఆస్పత్రికి తరలించారు. మృతుల కుటుంబ సభ్యులను మంత్రి సీతక్క పరామర్శించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతులు గాడ విజయ్(25), అంజిత్(35)గా గుర్తించారు. ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది.

## జాతీయ పతాకవిష్కరణ గావించిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి



**పిసిడబ్ల్యూ న్యూస్/హైదరాబాద్:** భారత 75 వ గణతంత్ర దినోత్సవాలు దేశవ్యాప్తంగా ఘనంగా జరుగుతున్నాయి. ఈ క్రమంలో తెలంగాణ సచివాలయంలో జాతీయ పతాకవిష్కరణ గావించారు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి. అంతకు ముందు పబ్లిక్ గార్డెన్స్‌లో గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంపై విమర్శలు కురిపించారు.'అహంకారం, నియంతృత్వ పాలనను రాష్ట్ర ప్రజలు తిరస్కరించారు. గత ప్రభుత్వ హయాంలో రాజ్యాంగ వ్యవస్థలు విధ్వంసానికి గురయ్యాయి. ఆర్థిక వ్యవస్థ ఛిన్నాభిన్నమైంది. తెలంగాణ సమాజం ఇప్పుడు ప్రజాప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుంది. ప్రజాస్వామ్య స్ఫూర్తితో పాలన జరుగుతోంది' అని పేర్కొన్నారు. ఇక గవర్నర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సీఎస్ శాంతికుమారి, అధికారులు స్వాగతం పలికారు. అలాగే పోలీసులు, సైనికుల నుంచి ఆమె గౌరవ వందనం స్వీకరించారు.

## చిరంజీవికి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కోమటిరెడ్డి

**పిసిడబ్ల్యూ న్యూస్/హైదరాబాద్:** కేంద్రం ప్రకటించిన పద్మవిభూషణ్ అవార్డుకు ఎంపికైన మెగాస్టార్ చిరంజీవిని రోడ్లు భవనాల శాఖ, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శుక్రవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. చిరంజీవి ఇంటికి వెళ్లిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్వయంగా చిరంజీవిని అభినందించారు. చిరంజీవికి శాలువాకప్పి, మంత్రి కోమటిరెడ్డి పుష్పగుచ్ఛం అందించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున, తెలుగు ప్రజల తరపున, చిరంజీవికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని తెలిపారు. ఇంకా ఉన్నత స్థానాలకు ఎదగాలని, మరిన్ని అవార్డులను చిరంజీవి పొందాలని కోరుకుంటున్నానని మంత్రి తెలిపారు. చిరంజీవి సందేశాత్మక సినిమాలు తీశారని అన్నారు.

## గ్రామీణ యువతను క్రీడలలో ప్రోత్సహించాలి: ఎమ్మెల్యే రేవూరి

### -సమాజ సేవ అంకితమే పనిచేస్తున్న అల్లం బాలకిషన్ రెడ్డి





**పిసిడబ్ల్యూ న్యూస్/గీసుగొండ:** నేతాజీ సర్వీస్ టీం అల్లం బాలకిషోర్ రెడ్డి యువసేన ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ క్రీడోత్సవాల్లో బహుమతుల ప్రధానోత్సవం శుక్రవారం గీసుకొండ మండలం మొగిలిచర్ల గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని క్రీడాకారులకు బహుమతులను అందజేశారు. ముందుగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాల వేసిన గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ....ఈ ప్రాంత యువకుడు అల్లం బాలకిషోర్ రెడ్డి సంపాదించిన డబ్బును సమాజానికి ఉపయోగపడాలని యువతను ప్రోత్సహించాలని క్రీడోత్సవాలతోపాటు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని అన్నారు.ఓటమి గెలుపుకు నాంది అని గెలుపు ఓటమిలు సహజమని ఓడినవారు కుంగిపోకుండా ఓటమిని అంగీకరిస్తూ గెలిచిన వారిని అభినందిస్తూ భవిష్యత్తులో గెలవడం కోసం కృషి చేస్తే గెలుపును సొంతం చేసుకోవచ్చని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.

## 75వ గణతంత్ర దినోత్సవం వేడుకలు

### - పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి





**పిసిడబ్ల్యూ న్యూస్/గీసుగొండ:** గీసుగొండ మండలం మచ్చాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని దస్రూ తండాలోని హెల్లోహిం స్కూల్ లో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో శుక్రవారం పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఎమ్మెల్యేగా గెలిచి మొదటిసారిగా పాఠశాలకు వచ్చిన శ్రీదేవి, ప్రకాష్ రెడ్డి ని పాఠశాల యజమాన్యం విద్యార్థిని,విద్యార్థులు బ్యాండ్ మేళాలు,పూల వర్షంతో ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యేకు శాలువా కప్పి సన్మానించారు. అనంతరం అల్లం బాలకిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో బీసీ హాస్టల్ విద్యార్థి, విద్యార్థులకు ఎమ్మెల్యే దుప్పట్లు, నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ..... విద్యార్థిని,విద్యార్థులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మానవసేవయే మాధవ సేవ అని నిరుపేద విద్యార్థులకు దుప్పట్లు, నోటు పుస్తకాలు పంపిణీ చేయడం పట్ల దాత అయినటువంటి అల్లం బాలకిషోర్ రెడ్డి ని ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి అభినందించారు.

## గణతంత్ర వేడుకల్లో.. చైర్మన్ అజీజుల్లా బెగ్




**పిసిడబ్ల్యూ న్యూస్/హన్మకొండ జిల్లా స్టాపర్:** 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం హనుమకొండ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన గణతంత్ర వేడుకలకు ముఖ్యఅతిథిగా జిల్లా మైనారిటీ సెల్ చైర్మన్ మిర్జా అజీజుల్లా బెగ్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎందరో త్యాగధనుల ఫలితమే నేడు మనం స్వతంత్ర ఫలాలు పొందుతున్నామని, రాజ్యాంగం ఇచ్చిన హక్కుల తోనే.. స్వేచ్ఛ వాయువులు పిలుస్తున్నామని, నేటి తెలంగాణ రాష్ట్రం కూడా.. రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కుల ద్వారానే సాధించుకున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాతనే ప్రజా రంజక పాలన వచ్చిందని, ప్రజల ఆశలు, ఆశయాలు నెరవేరుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు, పార్టీ శ్రేణులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర వేడుకల్లో.. బహుమతుల పంపిణీ



**పిసిడబ్ల్యూ న్యూస్/హనుమకొండ జిల్లా స్టాపర్:** 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రేటర్ వరంగల్ లో నజపురా కాలనీలో శుక్రవారం డిసిపి వరంగల్ సెంట్రల్ జోన్ పోలీస్ డిప్యూటీ కమిషనర్ ఎంఏ బారి జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. అదేవిధంగా విద్యారంగంలో ప్రతిభ కనబరిచిన వారికి ప్రోత్సవంలో భాగంగా పాఠశాల విద్యార్థులకు బహుమతులు, నగదును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది వాజిద్, ప్రజాప్రతినిధులు, పాఠశాల అధ్యాపకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్ పక్షపాత వైఖరిని ప్రజలు గమనిస్తున్నారు: కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

పాలనచేయాలి కానీ ప్రభుత్వం నియమించిన ప్రత్యేక ఇంచార్జీలు కాదని కాంగ్రెస్ ప్రభుత్వం తెలుసుకోవాలని చెప్పారు. కరోనా సమయంలో రెండేండ్లపాటు సర్పంచుల పరిపాలన సమయం పోయిందని, కాబట్టి పదవి కాలాన్ని ఆరు నెలలు లేదా సంవత్సరం మేర పొడిగించాలని లేదా ఎన్నికలు నిర్వహించే వరకు వారి కాలాన్ని పొడిగించాలన్నారు. కేవలం మంత్రులు అందుబాటులో లేరు, కొత్తగా ఎన్నికైన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అందుబాటులో లేరంటూ సర్పంచులు పూర్తిచేసిన కార్యక్రమాల ప్రారంభాన్ని కూడా ప్రభుత్వం అడ్డుకుంటున్నదని విమర్శించారు.

### నీచ మానవులు తమ బుద్ధి మారరు..

మంచి పదవిలో కూర్చోబెట్టినంత మాత్రాన నీచ మానవులు తమ బుద్ధి మారరని పెద్దలు ఎప్పుడో చెప్పారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉద్దేశించి అన్నారు. రేవంత్ అహంకారం, వేకిలి వ్యవహారం చూస్తుంటే వాళ్లు ఇంకా ప్రతిపక్షంలో ఉన్నామనుకుంటున్నారని ఎద్దేవాచేశారు. బీఆర్ఎస్సే ఇంకా అధికారంలో ఉన్నామనుకొని మమ్మల్ని ఆడిపోసుకుంటున్నారని విమర్శించారు. చేతనైతే ఎన్నికల్లో ఇచ్చిన 420 అమలుపర్చాలని సూచించారు. రాజకీయాల్లో ఇలాంటి కుసంస్కారం ఉన్న వ్యక్తులు ఉన్నప్పుడు ఇలాంటి విమర్శలు తప్పవన్నారు. ప్రజల దృష్టిని మరలచే ప్రయత్నాలు ఎన్ని చేసినా ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేవరకు వెంటాడుతామని స్పష్టం చేశారు.



### కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కు

కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కు ప్రజలందరికీ తెలుస్తున్నదని కేటీఆర్ అన్నారు. ఒకటే రోజు రాజీనామా చేసిన ఎమ్మెల్సీలకు ఒకటే బులిటిన్ ద్వారా రాజీనామా ఆమోదించారు. ఒకటే కోటా కింద ఉన్న ఎమ్మెల్సీలకు వేరువేరుగా ఎన్నికలు నిర్వహించారని విమర్శించారు. రేవంత్ రెడ్డి ఢిల్లీలో అమిత్ షాను కలవగానే ఒకే ఎన్నిక కాకుండా వేరువేరుగా ఎన్నికలు జరిగేటట్టు నిర్వహించారని చెప్పారు. ఒకేసారి ఎన్నిక జరిగితే ఒకటి బీఆర్ఎస్‌కి, మరొకటి కాంగ్రెస్‌కి వచ్చేదని తెలిపారు. బీజేపీ జాకీలు పెట్టి కాంగ్రెస్‌కి మద్దతుగా నిలుస్తున్నదని విమర్శించారు. ఇరు పార్టీల ఫెవికాల్ బంధమని ప్రజలకు తెలుస్తుందని చెప్పారు. బండి సంజయ్ కూడా మొన్న కాంగ్రెస్ బీజేపీ కొట్లాడుకోవద్దు బీఆర్ఎస్ అంతంచేద్దామన్నారు. నిన్న గుంపు మేస్త్రి కూడా అదే మాట అన్నారని గుర్తుచేశారు. కాగా, గణతంత్ర దినోత్సవ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

# ఉత్తమ తహసీల్దార్ అవార్డు గ్రహీత భూక్య యాకన్న

**- ఓదెల మండల తహశీల్దార్ భూక్య యాకన్న**



**పిసిడబ్ల్యూ న్యూస్/పెద్దపల్లి జిల్లా/ఓదెల:** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలో విధులు నిర్వహిస్తున్న తహశీల్దార్ భూక్య యాకన్న పెద్దపల్లి శాసనసభ సభ నియోజకవర్గ ఎన్నికలలో భాగంగా మొత్తం ఎన్నికల విధులు నిర్వహించే అధికార్లకు శిక్షణ అందిచడంలో విశిష్ట సేవలు, ప్రతి పోలింగ్ ఏజెంట్ నుండి పోలింగ్ అధికారి వరకు గ్రామ క్షేత్రసాయిలో బి. ఎల్. ఓ నుండి రిటర్నింగ్ అధికారి వరకు సమన్వయ అధికారిగా తనదైన ముద్ర వేసి ఎలాంటి చిన్న ఆటంకాలు లేకుండా నిరాడంబరంగ జిల్లా ఎన్నికల అధికార్ల ఆదేశాల మేరకు విజయవంతంగా నిర్వహించడం జరిగింది ఓదెల మండలం లో భాద్యతలు తీసుకున్న రోజు నుండి ఇప్పటికి ప్రతి సమస్యను పరిష్కారం చేసే దిశగా చేస్తున్న నిరంతరం విధి నిర్వహణ లో తనదైన ముద్ర వేసిన వీరికి జిల్లా కలెక్టర్ చేతులు మీదుగా ఉత్తమ తహసీల్దార్ అవార్డు తీసుకున్న సందర్బంగా ప్రత్యేకంగా శు భాకాంక్షలు. ఈ కార్యక్రమం లో ఓదెల మండల నాయబ్ తహసీల్దార్ అనిల్ కుమార్ , గిర్ధావర్ రాజేందర్, సీనియర్ అసిస్టెంట్ వైశాలి, ఎమ్. పి.ఎస్. ఓ. మల్లేష్, మండల సర్వేయర్ మంజుల, జూనియర్ అసిస్టెంట్ అనిల్, రెవిన్యూ సూపర్ న్యూమరి ఉద్యోగులు రజిత, వేంకటేష్, కిరణ్, మౌనిక, రాజేశ్వరి , నర్సింగం, బాపు, రాజాం తదితరులు అభినందనలు తెలిపారు.

# గణతంత్ర దినోత్సవం రోజు విద్యార్థుల నిరసన

**- ఈ నెల 29 తేదీన జరిగే ఛలో కలెక్టర్ రెట్ ముట్టడి**



**పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి/మంథని:** కాటారం మండల కేంద్రము లో భారత విద్యార్థీ సమాఖ్య ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యములో ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ హాస్టల్ విద్యార్థుల కు పెండింగ్ లో మేస్ కాస్మొటిక్ చార్జీలు వెంటనే విడుదల చేయాలని విద్యార్థులతో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్బంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బొడ్డు స్మరణ్ మాట్లాడుతూ..దేశ వ్యాప్తంగా రాజ్యాంగం అమల్లో కి వచ్చిన రోజుగా దేశ వ్యాప్తంగా ఈ దేశ ప్రజలు ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవం వేడుకలు జరుపుకుంటున్నారు. కానీ ఇదే రోజున ఈ రాష్ట్రం లో ప్రభుత్వ వసతి గృహాల్లో చదువుకుంటున్న విద్యార్థులు మేస్ కాస్మొటిక్ ఛార్జీలు విడుదల కాక అర్ధాకలితో విద్యను అభ్యసిస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగం కల్పించిన ప్రతి విద్యార్థికి ఉచిత విద్యను అందించాలి. ఆర్ధికంగా ను వెనకబడిన ప్రజలను ఎస్సీ, ఎస్టీ, బీసీ లుగా చేసి అభివృధి చెయ్యవలసిన ప్రభుత్వము, ప్రభుత్వ వసతి గృహాల్లో చదువుకుంటున్న విద్యార్థులకు మా త్రం గత 6 నెలల నుండి మేస్ కాస్మొటిక్ ఛార్జీలు విడుదల చేయకుండా పూర్తి నిర్లక్ష్యం గా వేవవ హరిస్తుందని అన్నారు. విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలని అదేవిదంగా రూ.33 తో విద్యార్థులు మూడు పుటల భోజనం చేయాలి అంటున్నారు ఎట్లా సాధ్యపడుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మేస్ కాస్మొటిక్ చార్జీలు వెంటనే పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల వచ్చే ఎన్నికలలో గతం బీఆర్ఎస్ ప్రభుత్వం కి పట్టిన గతే ఈ ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వనికి పడుతుందనీ హెచ్చరించారు. 26 న రాజ్యంగము కల్పించిన హక్కు గా మేస్ కాస్మొటిక్ ఛార్జీలు విడదల కోసం 29న జరిగే ఛలో కలెక్టర్ రెట్ ముట్టడికి విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు ఈశ్వర్, అఖిల్, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా 75వ గణతంత్ర వేడుకలు..





**పిసిడబ్ల్యూ న్యూస్/హనుమకొండ జిల్లా స్టాపర్:** 75వ గణతంత్ర వేడుకలను హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే, హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి జాతీయ పతాకాన్నిఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం స్వీట్స్ పంచడం జరిగింది.ఈ సందర్భగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతు.. భారత దేశ రాజ్యాంగం 1950 లో ఈ రోజు నుంచి అమల్లోకి వచ్చిన రోజని, జాతి గర్వించదగిన రోజు భారతదేశంలోని అన్ని కులాలు, వర్గాల ప్రజలను ఐక్యంగా ఉంచే మన రాజ్యాంగంలోని విభిన్న విలువలను కూడా ఇది గుర్తు చేస్తుందన్నారు.భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం,స్వాతంత్ర్య భారతావని మొట్టమొదటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర 26న 21 ఫిరంగుల సెల్యూట్ స్వీకరించడంతోపాటూ, భారత జాతీయ జెండాను ఎగురవేసి దేశాన్ని సంపూర్ణ గణతంత్ర దేశంగా ప్రకటించారు. భారత రాజ్యాంగానికి 2 సంవత్సరాల, 11 నెలల, 18 రోజుల కాలము పట్టింది. ప్రపంచములోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగముగా గుర్తించబడిందని అన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబెడ్కర్ రచించిన రాజ్యాంగాన్ని అమలు చేసి నేటికీ 75 సంవత్సరాలు అయిందని అన్నారు. ఆ రోజు నుండి నేటి వరకు రిపబ్లిక్ డే ను పండగ వాతావరణంగా జరుపుకుంటున్నాం.నేటి యువత ప్రజలు దేశ సేవతో పటు దేశ భక్తిని కలిగి ఉండాలని, భారత రాజ్యాంగం అందించిన హక్కులను, బాధ్యతలను ప్రతి ఒక్కరు పాటించాలి. కాంగ్రెస్ పార్టీ భారత స్వాతంత్ర్యం కోసం ఎంతో కృషి చేసిందని జవహర్లాల్ నెహ్రూ. ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ కుటుంబాలు దేశం కోసం అహర్నిశలు శ్రమించేవారని వారి బాటలో మనం నడిచి దేశాభివృద్ధికి ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ %ఉ% వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, మాజీఎం.పి సిరిసిల్ల రాజయ్య, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ ఛైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్, కార్పో రేటర్లు వేముల శ్రీనివాస్, మామిండ్ల రాజయ్య, పోతుల శ్రీమాన్, చీకటి శారద ఆనంద్, నెక్కొండ కల్పనా కిషన్, టి.పి.సి.సి ఎస్.సి. డిపార్ట్మెంట్ ప్రధాన కార్యదర్శి ఎం.పి. ఆనంద్, నాయకులు బొజ్జ సమ్మయ్య యాదవ్, బిన్నీ లక్ష్మణ్, తౌటం రవీందర్, పులి రాజు, మాజీ కార్పొరేటర్లు నసీమ్ జహాన్, తాడిశెట్టి విద్యాసాగర్, విద్యాసాగర్, వీరగంటి రవీందర్, నలుబొల సతీశ్, మైనారిటీ జిల్లా ఛైర్మన్ మీర్జా అజీజుల్లా బేగ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళా, ఐ ఎన్ టి యు సి జిల్లా ఛైర్మన్ కూర వెంకట్, జిల్లా ఓబీసి డిపార్ట్మెంట్ ఛైర్మన్ బొమ్మతి విక్రమ్, జిల్లా ఎస్.సి డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ రామకృష్ణ, జిల్లా ఏఐయూడబ్ల్యుసి టిపిసిసి, జిల్లా ఛైర్మన్ గుంటి స్వప్న, పల్లకొండ సతీశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బంక సంపత్ యాదవ్, జిల్లా నాయకులు మేకల ఉపేందర్ నాయిని లక్ష్మా రెడ్డి, అంబేద్కర్ రాజు, మహిళా నాయకులు సుకన్య, తాళ్లపల్లి మేరీ, డివిజన్ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అద్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం పోలీస్ కమిషనరేట్ కమిషనర్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ

**- రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరి ఐపియస్**






**పిసిడబ్ల్యూ న్యూస్/పెద్దపల్లి జిల్లా:** రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయం ఆవరణలో 75వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఏర్పాటుచేసిన జెండాను రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి ఐపిఎస్(డిఐజి) ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పోలీస్ విధులు సమర్థవంతంగా డ్యూటీ మైండ్ తో ధైర్యంగా నిర్వహించి, ప్రజల ఆదరాభిమానాలు పొందాలని సూచించారు. డిసిపి స్థాయి అధికారుల నుండి హొంగార్డు స్థాయి అధికారి వరకు గత సంవత్సర కాలంలో ఎదురైన సవాలను సమర్ధవంతంగా ఎదుర్కొంటూ రామగుండం పోలీస్ కమిషనరేట్ అధికారులు సిబ్బంది క్రమశిక్షణతో కష్టపడి పని చేస్తారని రాష్ట్రస్థాయిలో మంచి పేరు ఉందని మరల ఆ పేరును కొనసాగించేలా మంచిగా విధులు నిర్వహించారని అదేవిధంగా భవిష్యత్తు లో కూడా కష్టపడి పని చేయాలని వృత్తిపరమైన నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలని సూచించారు. ప్రస్తుతం అందరు ఎలాగైతే నిబద్దత, క్రమశిక్షణ తో పనిచేస్తున్నారో అదేవిధంగా భవిష్యత్తులో కూడా పని చేయాలన్నారు. సమాజంలో ఉన్నటువంటి సంఘవిద్రోహశక్తులను, నేరస్తులను, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని నియంత్రించినప్పుడే సమాజంలోని ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో ఉండగలుగుతారన్నారు. ఏలాంటి క్లిష్ట పరిస్థితులు ఎదురైనా ఎదుర్కొంటానని నా పరిధిలో ఉన్నటువంటి సంఘవిద్రవ శక్తులను, నేరస్తులను, చట్ట వ్యతిరేకమైన కార్యకలపాలకు పాల్పడే వారిని కంట్రోల్ చేస్తూ ఏ ప్రజల కొరకైతే నేను సేవలు అందిస్తునానో వారి కొరకు నిజాయితీగాపనిచేస్తూ భవిష్యత్తులో కూడా ధైర్యంగా ముందుకెళ్తానని వ్యక్తిగత లక్ష్యంతో ప్రజలకు నీతి నిజాయితీతో పారదర్శకతతో ధనిక పేద తేడా లేకుండా ప్రజలందరినీ సమానంగా చూసి పనిచేసి ప్రజల్లో మంచి పేరు ప్రఖ్యాతులు సాధించాలని రామగుండం పోలీస్ కమిషనరేట్ కు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఏఆర్ అడిషనల్ డీసీపీ రియాజ్ ఉల్ హాక్ గోదావరిఖని ఏసీపీ తుల శ్రీనివాస్, ట్రాఫిక్ ఏసీపీ నర్సింహులు, ఏసీపీ వెంకటేశ్వర్లు, ఏ ఆర్ ఏసీపీ సుందర్ రావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ లు, సిసియస్ ఇన్స్పెక్టర్ లు, ఏఓ నాగమణి, సీఐ లు, ఆర్ ఐ లు, ఎస్ఐ, ఆర్ ఎస్ఐ లు, సీపీఓ సిబ్బంది, సిఏఆర్ హెడ్ క్వార్టర్ సిబ్బంది, స్పెషల్ పార్టీ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు సాంస్కృతిక, రంగాలలో రాణించాలి




**పిసిడబ్ల్యూ న్యూస్/ఆత్మకూరు:** విద్యార్థులు చదువుతోపాటు సాంస్కృతిక, రంగాలలో రాణించినప్పుడే ఉన్నత స్థాయి ఎదుగుతారని రాబోయే తరాలకు పునాది విద్యార్థులు అని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం ఆగ్రహం పహాడ్ గ్రామంలోని ఎస్విబి ఈ టెక్నో స్కూల్ లో శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.పాఠశాలకు వచ్చిన ఎమ్మెల్యేకు విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయ బృందం ఘన స్వాగతం పలికారు.విద్యార్థులు డాన్స్, సాంస్కృతిక కార్యక్రమాలనకు ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. విద్యార్థిని విద్యార్థుల ప్రదర్శనలు అతిథులను ఆకట్టుకున్నారు. అనంతరం క్రీడా, సాంస్కృతిక పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి చేతుల మీదుగా బహుమతులను అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచంలోనే అత్యున్నతమైన రాజ్యాంగాన్ని అందించిన ఘనత డాక్టర్ అంబేద్కర్‌కి దక్కుతుందని 75 సంవత్సరాల అధికారిక రాజ్యాంగాన్ని ఏర్పాటు చేసుకున్నామని అన్నారు.నేను అనే తత్వం చాలామంది రాజకీయ నాయకులు ప్రజల కంటే మేమే గొప్ప అనే అహంభావంతో ఉన్నారని సంపాదన ధ్యేయంగా పాలకులు నేటి వ్యవస్థలో పనిచేస్తున్నారని అటువ ంటి వారికి పతనం తప్పదని అన్నారు.ప్రజల కోసం పనిచేసే ప్రజా ప్రభుత్వం రావాలని మార్పు కోరుకొని ప్రజలు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ముఖ్యమంత్రి అధికారంలోకి రాగానే ప్రజా పాలన కార్యక్రమాన్ని చేపట్టి ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి నాలుగు నెలలకు ఒకసారి పాలకులు ప్రజల వద్దకే వెళ్లాలని వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలని ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని అన్నారు. పునా ది ఎంత బలంగా ఉంటే ఏర్పాటు చేసుకుంటే అంత ఉన్నతంగా ఎదుగుతారని తల్లి తండ్రి తర్వాత దైవంలా గురువును పూజిస్తామని గురువుల శిక్షణలో మంచి భవిష్యత్తు విద్యార్థులు పొందా లని రాబోయే తరా లకు పునాది విద్యార్థులేనని విద్యతో పాటు సాంస్కృతిక క్రీడా రంగాలలో విద్యార్థు లు రాణించినప్పుడే ఉన్నత స్థాయికి ఎదగలుగుతారని అన్నారు.పాఠశాల నిర్వాహకులు, ఉపాధ్యాయు ని ఉపాధ్యాయులు విద్యార్థులు ఎమ్మెల్యేకు పుష్పగుచ్చం అందించి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకల



**పిసిడబ్ల్యూ న్యూస్/వరంగల్:** హనుమకొండ మహానగరంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రేటర్ వరంగల్ మహానగరంలోని 57వ డివిజన్ లో శ్రీ కృష్ణ పొదుపు సహరకర పరపతి సంఘం ఆద్వర్యంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో దేవుళ్ళపల్లి మార్కండేయ తో పాటు కాంగ్రెస్ సీనియర్ నేత బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బంక సంపత్ యాదవ్ మహాత్మా గాంధీ పటానికి పూలమాలలు వేసి జాతీయ జెండాని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలకించారు. మహానీయులను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా దేవుళ్లపల్లి మార్కండేయ మాట్లాడుతూ భారతదేశ 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం సిద్ధిస్తే , 1950 జనవరి 26న నాటికి రాజ్యాంగం అమలులోకి వచ్చిందని మన హక్కులను స్వేచ్ఛ వాయువులు పీల్చుకున్నాం అని అన్నారు. రాజ్యాంగంను 2 సంవత్సరాల 11 నెలల 18 రోజుల సమయం పట్టింది.ప్రపంచంలో కెల్లా అతిపెద్ద రాజ్యాంగం మనది అని లిఖిత పూర్వ రాజ్యాంగం అని అన్నారు.ఈ కార్యక్రమంలో అందే గణేష్ బాబు , పులిగిళ్ళ రమేష్ , అడేపు భాస్కర్ , గడ్డం నరసయ్య , గరిగే రవి , దొడ్డిపటి రవి, కుమార్ , రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**పిసిడబ్ల్యూ ప్రతినిధి/నర్సాపూర్:** మెదక్ జిల్లా నర్సాపూర్ లో బివిఆర్ఐటి విష్ణు పబ్లిక్ హైస్కూల్లో 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా. ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు మాట్లా డుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో ముందు ఉండాలని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం కృషి చేయాలి

**- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి**




**పిసిడబ్ల్యున్యూస్/కురవి:** భారత రాజ్యాంగ పరిరక్షణే ధ్యేయంగా ప్రతి పౌరుడు తన వంతు కృషి చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. భారత 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సిపిఐ నియోజకవర్గం కార్యాలయం కొరవిలో మువ్వన్నెల జెండాను సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి ఎగుర ఎగురవేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజ్యాంగ పీఠిక లోని లౌకిక ,సామ్యవాద మూల సూత్రాలకు భంగం వాటిల్లే విధంగా నేడు పెద్ద ఎత్తున ప్రయత్నాలు జరుగుతున్నాయని వాటిని తిప్పి కొట్టి భారత రాజ్యాంగ మూల సూత్రాలను కాపాడడానికి ప్రతి పౌరు డు గణతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రతిజ్ఞ తీసుకోవాలని పిలుపునిచ్చారు. సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న బుడమ వెంకన్న సిపిఐ గ్రామ కార్యదర్శి తురక రమేష్ కలగూర నాగరాజు బూర్గుల కృష్ణ సిద్ధార్థ స్కూల్ విద్యార్థులు కరస్పాండెంట్ అల్వాల కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం




**పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి/గంగాధర:** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం గంగాధర ఈరోజు గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో చొప్పదండి అసెంబ్లీ అధ్యక్షులు పాల దిలీప్ గారి ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ గారితో కలిసి నోట్ బుక్స్ మరియు పెన్నులు పంపిణీ చేసినారు ఇట్టి కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ బొల్లి మమత ప్రిన్సిపాల్ అంజూర ఉపాధ్యాయులు సుజాత సౌజన్య సిఆర్పి తాళ్ల శ్రీనివాస్ నాయకులు తాళ్ల మధు బొబ్బిలి కుమార్ తాళ్ల రాకేష్ తాళ్ల రమేష్ సామంతుల రాజశేఖర్ తాళ్ల యశ్వంత్ రొండి ప్రశాంత్ ధార్ల రాజేశం, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎంపివోకు ప్రశంసా పత్రం

**పిసిడబ్ల్యూ న్యూస్/ఆత్మకూరు:** గత సంవత్సరంలో నేషనల్ పంచాయతి అవార్డుల లో ఆత్మకూరు మండలానికి జిల్లా, రాష్ట్ర స్థాయిలోఅధికంగా అవార్డులు రావడానికి కృషి చేసినందుకు గాను ఆత్మకూరు మండలం పంచాయతి అధికారి చేతన్ రెడ్డి కలెక్టర్ సిక్తా పట్నాయక్ ప్రశంస పత్రం శుక్ర వారం అందచే శారు. గణతంత్ర దినోత్సవం జిల్లా స్థాయిలో ఉత్తమ ఉద్యోగులు,అధికారులకు పోలీస్ కమిషనరేట్ పరేడ్ గ్రౌండ్లో ప్రశంస పత్రాలు అందజేశారు. మండలంలో నీ పలు గ్రామాల్లో ఉత్తమ పారిశుధ్య స్థితిని,సుపరిపాలన ను కొనసా గించడం స్వచ్ఛ సర్వే క్షన్ -2023 ఆత్మకూరు గ్రామం రాష్ట్ర స్థాయి లో ప్రథమ బహుమతి అందుకోవడం ఈ ప్రశంస పత్రం రావడానికి దోహదం చేసిందని ఎంపిఓ చేతన్ కుమార్ రెడ్డి తెలిపారు.



## ఆత్మకూర్‌లో ఉత్తమ అవార్డులు



**పిసిడబ్ల్యూ న్యూస్/ఆత్మకూర్:** ఉత్తమ సేవలకు గాను గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం హనుమకొండలో పోలీస్ హెడ్ క్వాటర్ లో జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్, సీపీ అంబర్ కిషోర్ ఝూ,పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ అవార్డులు అందుకున్నా ఎస్ఐ ప్రసాద్, కానిస్టేబుల్ బట్టు నరేష్.

## ఓదెల మల్లన్నను దర్శించుకున్న మాజీ మంత్రి కొప్పుల



**పిసిడబ్ల్యూ న్యూస్/పెద్దపల్లి జిల్లా/ఓదెల:** పెద్దపల్లి జిల్లా ఓదెల శ్రీ మల్లిఖార్జున స్వామి వారిని శుక్రవారం రోజున మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి తో కలిసి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఈ.ఓ సదయ్య డైరెక్టర్లు ఎమ్మెల్యేకు స్వామి ప్రతిమను బహూకరించి ప్రసాదాన్ని అందించారు. అనంతరం ఎల్లమ్మతల్లి, శివాలయం, రామాలయంలను సందర్శించి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గంట రాములు, యంపిపి కూనారపు రేణుక దేవి,ఓదెల మల్లికార్జున దేవాలయ డైరెక్టర్లు ఆరెల్లి మొండయ్య, కుమారస్వామి,మ్యాడగొని శ్రీకాంత్, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలు



**పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి/గంగాధర:** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం చొప్పదండి మండలం అంబేద్కర్ విగ్రహం వద్ద , గంగాధర మండలం ప్రజా కార్యాలయంలో, 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించిన చొప్పదండి నియోజకవర్గ శాసనస భ్యులు మేడిపల్లి సత్యం కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**పిసిడబ్ల్యూ న్యూస్/గంగాధర:** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం మధురానగర్ లో గంగా ధర మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నలుమాచు హరి కిషన్ 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి జెండా ఆవిష్కరించినారు ఇట్టి కార్యక్రమానికి పడకంటి శ్రీనివాస్,బొల్లం ఆంజనేయులు, తంశెట్టి శ్రీనివాస్,రేగురి కరుణాకర్, బోనగిరి రమేష్, నార్ల రామ్, బోడ్ల లక్ష్మీకాంతం ,చిలువేని సతీష్, చిలువేని మనోహర్, బొడ్ల ప్రవీణ్ కుమార్, విశ్వనాథం రమేష్, రవి కంటి శ్రీనివాస్, బొల్లం అనిల్, అందరు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ సందర్భంగా వన్డే క్రికెట్ మ్యాచ్

**పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి/గంగాధర:** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోనిజనవరి 26 గణతంత్ర దినోత్సవం సంద ర్భంగా గంగాధర ఎక్స్ రోడ్డు మధుర నగర్ లో ఫ్రెండ్లీ వన్డే క్రికెట్ మ్యాచ్ నిర్వహించడం జరిగింది. ఈ టోర్నమెంట్లో కాంగ్రెస్ పార్టీ , బిజెపి పార్టీ ,బిఆర్ఎస్ పార్టీ ,గంగాధర మీడియా టీమ్లు పాల్గొనగా, ఫైనల్స్‌లో కాంగ్రెస్, బిఆర్ఎస్ జట్లు తలపడగ బిఆర్ఎస్ విజయం సాధించడం జరిగింది.



## గణతంత్ర దినోత్సవ వేడుకలో దాసరి ఉష



**పిసిడబ్ల్యూ న్యూస్/పెద్దపల్లి జిల్లా/ఓదెల:** 75 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం కనగర్తి గ్రామంలో తమ సొంత గ్రామంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగ బీఎస్పీ పెద్దపల్లి జిల్లా ఇంఛార్జి దాసరి ఉష పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగం యొక్క విలువలను తెలిపారు. దాసరి పద్మా హనుమయ్య కనగర్తి విధంగా ప్రతీ పాఠశాల తయారుకావాలంటె రాజకీయాలతోనే సాధ్యమవుతుందని, అలాంటి రాజకీయ నాయకులను ఓటుతోని మనమే ఎన్నుకుంటామని, అలంటి అమూల్యమైన ఓటు అమ్ముకోవద్దని, భారత దేశం యొక్క భవిష్యత్తు ఈ చిన్నారుల భవిష్యత్తేనని, ఓటు విలువలను తెలియజేయడం జరిగింది. అనంతరం ఉన్నత చదువుల కోసం ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా పదవ తరగతిలో 9 కంటె ఎక్కువ సాదించిన విద్యార్థులకు పది వేల రూపాయలు బహుమతిగా ఇవ్వడం జరిగింది. ఈ బహుమతిని విద్యకు ఉపయోగించుకోవాలని చెప్తూ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## విద్యార్థులకు చదువుతోపాటు క్రమశిక్షణ నేర్పాలి: మిరాల సాగర్



**పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి/మంథని:** పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని కాకతీయ హై స్కూల్ ఆధ్వర్యంలో శు క్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థి విద్యార్థినులతో మంథని పుర వీధుల గుండా ఆట పాటలతో, కోలాట నృత్యాలతో ర్యాలీ నిర్వహించి, ఎస్ ఎల్ బి గార్డెన్ లో వేడుకలు నిర్వహించారు. విద్యార్థులతో భారత మాత, జవాన్, చాచా నెహ్రూ వేషధారణలతో విద్యార్థులు అలరించడం విశేషం. ఈ కార్యక్రమనికి మంథని ప్రెస్ భవన్ అధ్యక్షులు మిరాల సాగర్ జర్నలిస్ట్ ముఖ్య అతిథిగా హాజరైనరు. వారికి కాకతీయ హై స్కూల్ ప్రిన్సిపాల్ ప్రదీప్ రెడ్డి, కరస్పాండెంట్ కిరణ్ రెడ్డి ఘనంగా సన్మానించారు. అనంతరం మిరాల సాగర్ మాట్లాడుతూ.. కరోనా లాంటి కష్ట కాలంలో అనేక విద్యా సంస్థలు తట్టుకోలేక పోయాయని, అలాంటి గడ్డు కాలాన్ని కూడా ఎదుర్కొని, విద్యార్థులకు ఆట పాటలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలలో మంచి నైపణ్యాభివృద్ధికి కృషి చేస్తున్న కాకతీయ పాఠశాల యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. అలాగే విద్యార్థులు సెల్ ఫోన్ లకు దూరంగా ఉండి మంచి విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని. ఉపాధ్యాయులు విద్యతో పాటు విద్యార్థులకు క్రమశిక్షణ నేర్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంథని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంకరి కుమార్ తో పాటు పలువురు జర్నలిస్టులు, మేడగోని వెంకటేష్, కాకతీయ హై స్కూల్ అధ్యాపకులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ కమిటి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**- జెండా ఆవిష్కరించిన జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్**



**పిసిడబ్ల్యూ ప్రతినిధి/ఖమ్మం:** జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జిల్లా, నగర కాంగ్రెస్ నాయకులు భారీ ఎత్తున హాజరయ్యారు. ముందుగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావిద్ తో కలిసి మహాత్మ గాంధీ, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గార్ల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి. అనంతరం త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మహ్మద్ జావేద్ లు మాట్లాడుతూ.....జనవరి 26 నే ఇందుకు ఎంచుకోవడానికి చారిత్రికమైన కారణం ఉంది. 1930లో భారత జాతీయ కాంగ్రెస్ పూర్ణ స్వరాజ్‌ని జనవరి 26 నే ప్రకటించుకుందని, అందుకు సంపూర్ణ స్వరాజ్యమైన రాజ్యాంగం అమలు ఈ రోజున చేయాలని నిర్ణయించారని గుర్తు చేశారు. ఎందరో మహానుభావుల శ్రమ నేడు మనం అనుభవిస్తున్న రాజ్యాంగము అని అన్నారు. ప్రతి ఒక్కరూ రాజ్యంగ బద్ధంగా నడుచుకుంటూ దేశ సమగ్రత సమైక్యత ను కాపాడుతూ దేశ ఔన్నత్యాన్ని పెంపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఐన్టీయూసి సేవాదళ్, మైనారిటీ జిల్లా అద్యక్షులు కొత్తా సీతారాములు,ఎస్డి గౌస్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్ రాష్ట్ర ఓబీసీ సెల్ నాయకులు వడ్డేబోయిన నరసింహారావు, రాష్ట్ర మైనారిటీ నాబ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్,డెప్యూటీ మేయర్ జోహార్ ముక్తార్,కార్పొరేటర్లు మిక్కిలినేని మంజులనరేందర్, మాజి కౌన్సిలర్స్ పాలకుర్తి నాగేశ్వరావు, కూల్ హెూమ్ ప్రసాద్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేశ్,గజ్జెల్లి వెంకన్న, కామా అశోక్, తాళ్లూరి హనుమంతరావు, కల్లూరు సోమనాథం, గజ్జి సూర్యనారాయణ, నగర ఐ ఎన్ టి యు సి అద్యక్షులు నరాల నరేష్,నగర కాంగ్రెస్ నాయకులు సంపుటం నరసింహారావు, బండి నాగేశ్వరరావు,మహమూద్, అబ్దుల్ రెహ మాన్, వాసిం,సిరాంసెట్టి వేణు,వై శ్రీశైలం,కృష్ణయ్య, రాంబాబు, చిత్రవరపు నారాయణమ్మ, గంధం సీతామహాలక్ష్మి, పోరిక లక్ష్మీబాయి, అరుణ, తోట దమయంతి, చల్లా మోహనరావు, వీరెల్లి సీతారామ య్య, శ్రీనివాస్, ఆకారపు వేంకటేశ్వర్లు, అచ్యుతరావు,కృష్ణ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**- సర్పంచ్ బోడ శ్రీనివాస్ నాయక్**



**పిసిడబ్ల్యు న్యూస్/కురవి:** 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా బి బి నాయక్ తండా గ్రామ పంచాయితీ లో జాతీయ పథకాన్ని ఆవిష్కరించిన గ్రామ సర్పంచ్ బోడ శ్రీను, స్కూల్ హెచ్ ఎం కుమార స్వామి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న గ్రామ కార్యదర్శి డి. వెంకటేశ్వర్లు ఉప సర్పంచ్ భూక్యా బుజ్జి రవి నాయక్ వార్డ్ మెంబెర్స్ జాటోతూ వీరన్న, గుగులోత్ ఉపేందర్,బోడ అరుణ నగేష్, బానోత్ బాపుసింగ్, బోడ పార్వతి పాండు, మాలోతు సుజాత నెహ్రూ, అంగన్వాడీ టీచర్స్ బోడ పద్మ భూక్యా సరోజ, ఆశా వర్కర్ బోడ పద్మ, మరియు గ్రామ మాజీ సర్పంచ్ బోడ వినోదా వెంకన్న, బోడ రవీందర్ , బోడ వీరన్న, నరేష్, సెత్రం, రాజు గోపాల్, సతీష్ ,జాటోత్ వీరన్న, భూక్యా డీలర్ వీరన్న, కసంజీ సుధాకర్, సైదులు, వీరన్న, భద్రజీ,సిరి నాయక్,బోడ సురేష్, రాంలాల్, గ్రామ సిబంధులు భూక్యా స్వామి, సాగర్, బిక్షం, మరియు గ్రామ పెద్దలు మహిళలు పాల్గొన్నారు.గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆటల పోటీలు డాన్స్ పోటీలు నిర్వహించడం జరిగింది.గెలిచిన పిల్లలందరికి ప్రైజులు గ్రామ సర్పంచ్ చేతులమీదుగా ఇవ్వడం జరిగింది.

## రాజ్యాంగంలో పొంది పరిచిన ఆర్టికల్ ద్వారానే.. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించాం

**- పదేళ్లపాటు కెసిఆర్ విద్య, వైద్యం అందరికీ అందేలా కృషి చేశారు**

**- రాజ్యాంగంలోని హక్కులు అందరికీ అందేలా చూడాలి**

**- గణతంత్ర దినోత్సవ వేడుకల్లో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్**




**పిసిడబ్ల్యూ న్యూస్/హనుమకొండ జిల్లా స్టాపర్:** ఆనాడు మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పొందుపరిచిన ఆర్టికల్ ద్వారానే తెలంగాణ రాష్ట్రాన్ని సిద్ధించుకున్నామని బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. శుక్రవారం హనుమకొండలోని బాలసముద్రంలో గల భారత రాష్ట్ర సమితి జిల్లా పార్టీ కార్యాలయంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. హనుమకొండ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఎంతో మంది అభాగ్యులకు ఒక రక్షణ కవచంగా ఉందన్నారు. చట్టసభల్లో, సమాజంలో ఉన్నటువంటి అనేక వర్గాలకు రక్షణగా అనేక చట్టాలు రూపొందించినప్పటికీ ఆనాడు మహనీయులు డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్, బిఆర్ అంబేద్కర్ 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు అహర్నిశలు కష్టపడి అనేక దేశాల్లో ఉన్నటువంటి రాజ్యాంగాన్ని అధ్యయనం చేసి, ఈ దేశంలో ఉన్నటువంటి ప్రజానీకానికి సమాన హక్కులు అందించే విధంగా, అన్ని మతాలను గౌరవిస్తూ వారి మత ఆచారాలను పరిరక్షించే విధంగా అనేక చట్టాలను ఈ రాజ్యాంగంలో పొందుపరచడం జరిగిందన్నారు. అందులో ప్రాథమికంగా ప్రతి పేదవానికి కూడా విద్యా, వైద్యం అందించే విధంగా భారత రాజ్యాంగమును రూపొందించడం జరిగిందన్నారు. భారత రాజ్యాంగంలో ఉన్నటువంటి అనేక హక్కులను స్వేచ్ఛను పరిరక్షించే విధంగా పాలకులు పాలించే విధంగా చట్టాలు రూపొందించినప్పటికీ ఇంకా కొన్ని హక్కులు గాని, చట్టాలను గాని ఉల్లంఘిస్తూ నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. భారత రాజ్యాంగంలోని పొందుపరిచిన అనేక అంశాలను గాందేయ మార్గంలో అవలంబిస్తూ,చిన్న రాష్ట్రాల ఏర్పాటుకు భారత రాజ్యాంగంలోని అనేక ఆర్థికల్ లను అధ్యయనం చేసిన ఆనాటి ఉద్యమ నేత,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర సాధన ధ్యేయంగా గాంధేయ మార్గంలో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడం జరిగిందన్నారు.రాజ్యాంగంలో పొందుపరిచినట్లుగా ప్రతి పేదవాడికి విద్యా, వైద్యం అందించే విధంగా పదేళ్లపాటు కృషి చేసినటువంటి ఘనత కేసిఆర్ కు దక్కుతుందన్నారు. ఇంకా ప్రాథమిక హక్కులను కాపాడడం కోసం బాధ్యత గల పౌరులుగా, కార్యకర్తలుగా అందరూ కూడా కృషి చేయాలన్నారు. అణగారిన వర్గాలకు అదే విధంగా ప్రాథమిక హక్కులు అందేలా చూడాలన్నారు. జడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్, మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, మాజీ దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవ రెడ్డి, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ల నాయకులు, మాజీ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్పి కార్యాలయంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు




**పిసిడబ్ల్యూ న్యూస్/హనుమకొండ జిల్లా స్టాపర్:** వరంగల్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ జన్ను అనిల్ ఆధ్వర్యంలో 75వ గణతంత్ర దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ పార్లమెంటరీ ఇంచార్జ్,అధ్యక్షులు మంద శ్యామ్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా శ్యామ్ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం ప్రమాదంలో ఉంది దానిని కాపాడాల్సిన బాధ్యత మన అందరిదీ ఈ నాడు మనం ఇంత స్వేచ్ఛ, సమానవత్వం, సౌభ్రత్రుత్వం తో బతుకుతున్నాం అంటే దానికి మూలమే బాబాసాహేబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం, జెండా ఆవిష్కరణలు చేసి ఉపన్యాసాలు చేయడమే కాదు ఇప్పుడు మన దేశాన్ని పరిపాలిస్తున్న బిజెపి పార్టీ భారత రాజ్యాంగాన్ని మార్చాలని కుళ్ళు కుతంత్రాలతో రాజ్యాంగాన్ని మార్చడానికి ప్రయత్నం చేస్తున్నారు కావున,మన దేశంలో ఉన్న మేధావులు,రాజకీయ నాయకులు, విద్యావేత్తలు, విద్యార్థులు ప్రజలు దీన్ని ఆలోచించి రేపు రాజ్యాంగ ఉంటేనే మన ప్రదేశాలలో ఉండే గుళ్ళు గోపురాలు దేవాలయాలు మసీదులు, చర్చిలు సాంప్రదాయాలు అన్ని కూడా బాగుంటాయన్నారు. బహుజన రాజ్యం రావాలి అంటే.. రాబోయే ఎన్నికల్లో ఏనుగు గుర్తుకు ఓటు వేసి బాబా సాహెబ్ అంబేద్కర్ కలలు కన్నా దేశాన్ని మనం చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా మహిళా కన్వీనర్ రాజేశ్వరి, వరంగల్ తూర్పు నియోజకవర్గం ఇంచార్జ్ పుష్పిత లయ, వర్ధన్నపేట ఇన్చార్జి బస్కె నాగరాజు వర్ధన్నపేట నియోజకవర్గం వైస్ ప్రెసిడెంట్ జిల్లా రమేష్ వరంగల్ తూర్పు నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి శ్యామ్ వరంగల్ తూర్పు నియోజకవర్గం ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీకాంత్ వరంగల్ మండల మహిళా కన్వీనర్ నీలిమ, బిఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు బోట్ల మనోహర్, మనోజ్ సిద్దు ప్రణయ్, మణిదీప్ రాజు ఈ టి సి బహుజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా భవన్‌లో.. గణతంత్ర దినోత్సవ వేడుకలు



**పిసిడబ్ల్యూ న్యూస్/హనుమకొండ జిల్లా స్టాపర్:** 75వ గణతంత్ర దినోత్సవం సంధర్భంగా ప్రజా భవన్ లో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం స్వీట్స్ పంచడం జరిగింది. ఈ సందర్భగా ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ..భారత దేశ రాజ్యాంగం 1950 లో ఈ రోజు నుంచి అమల్లోకి వచ్చింది. భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం.డాక్టర్ బి.ఆర్ అంబెడ్కర్ రచించిన రాజ్యాంగాన్ని అమలు చేసి నేటికీ 75 సంవత్సరాలు అయిందని అన్నారు.ఆ రోజు నుండి నేటి వరకు రిపబ్లిక్ డే ను పండగ వాతావరణంగా జరుపుకుంటున్న మన్నారు.నేటి యువత ప్రజలు దేశ సేవతో పటు దేశ భక్తిని కలిగి ఉండాలని, భారత రాజ్యాంగం అందించిన హక్కులను, బాధ్యతలను ప్రతి ఒక్కరు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ కూర వెంకటనారాయన, కార్పొ రేటర్లు వేముల శ్రీనివాస్, మామిండ్ల రాజయ్య, చీకటి శారద ఆనంద్, నెక్కొంద కల్పనా కిషన్, టి.పి.సి.సి ఎస్.సి. డిపార్ట్మెంట్ ప్రధాన కార్యదర్శి ఎం.పి. ఆనంద్, బిన్నీ లక్ష్మణ్, తౌటం రవీందర్, మైనారిటీ జిల్లా ఛైర్మన్ మీర్జా అజీజుల్లా బేగ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళా, జిల్లా ఓబీసి డిపార్ట్మెంట్ ఛైర్మన్ బొమ్మతి విక్రమ్, జిల్లా ఎస్.సి డిపార్ట్మెంట్ ఛైర్మన్ డాక్టర్ రామకృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బంక సంపత్ యాదవ్, నాయిని లక్ష్మా రెడ్డి, నాయిని నీలిమ రెడ్డి, డాక్టర్ శ్రీ గౌదా రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, అంబేద్కర్ రాజు, మహిళా నాయకులు సుకన్య, తాళ్లపల్లి మేరీ, డివిజన్ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ స్ఫూర్తితోనే కాంగ్రెస్ ప్రభుత్వ పాలన

**- మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి**

**- ఖమ్మం, కూసుమంచిలోని క్యాంపు ఆఫీసుల్లో జాతీయ జెండావిష్కరణ**



**పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి/ఖమ్మం :** దేశ సర్వసత్తాక ప్రజాస్వామ్యానికి భారత రాజ్యాంగం దిక్సూచిగా నిలుస్తోందని మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి అన్నారు. 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఖమ్మం, కూసుమంచిలోని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగం అమలులోకి వచ్చిన ఈ రోజు సుదినం అని అభివర్ణించారు. ఇదే స్ఫూర్తితో మంత్రి పొంగులేటి అన్ని వర్గాల సంక్షేమానికి విశేష కృషి చేస్తున్నారని తెలిపారు. ఆరు గ్యారెంటీలు ఒక్కొక్కటిగా అమలవుతున్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అందరికీ సంక్షేమ ఫలాలు దక్కుతాయని భరోసా ఇచ్చారు. ప్రధాన సమస్యలన్నీ పరిష్కరించుకుందామని, మౌలిక సదుపాయాల కల్పన దిశగా అడుగులు పడుతున్నాయని తెలిపారు. **ఆటో అడ్డాల వద్ద :** ఐ ఎన్ టీ యూ సీ ఆధ్వర్యంలో ఐటీ హబ్ ఎదురుగా ఉన్న ఆటో స్టాండ్, పాత బస్టాండ్, టీటీడీ ఎదురుగా ఉన్న ఆటో స్టాండ్ల వద్ద, తారకరామ ఆటోనగర్ లో ఫోర్ వీలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, జలగంనగర్, మేకల నారాయణ నగర్‌తోపాటు పలుచోట్ల నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని దయాకర్ రెడ్డి పతాకావిష్కరణ చేశారు. **రక్తదానం శిబిరంలో....** గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఖమ్మంరూరల్ మండలం ఏదులాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని మోహే బేతెస్త స్వస్థత ప్రార్థన సేవా మందిరంలో పాస్టర్ మోహే సాల్మాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం ఈ రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. నిర్వాహకులను దయాకర్ రెడ్డి అభినందించారు. కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబీ స్వర్ణకుమారి, జిల్లా నాయకులు ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి, చావా శివరామకృష్ణ, కొంగర జ్యోతిర్మయి, నేలకొండపల్లి, తిరుమలాయపాలెం ఎంపీపీలు వజ్జా రమ్య, బోడ మంగీలాల్, కాంగ్రెస్ పార్టీ తిరుమలాయపాలెం మండలాధ్యక్షుడు బెల్లం శ్రీను, మాజీ ఎంపీపీలు జూకూరి గోపాల్ రావు, కొప్పుల అశోక్, నాయకులు మద్ది మల్లారెడ్డి, రవి, మియాభాయ్, ముస్తఫా, షేక్ ఇమామ్, అజ్మీరా అశోక్ నాయక్, చంద్రూ నాయక్, కానుగుల రాధాకృష్ణ, మొక్కా శేఖర్ గౌడ్, రిటైర్డ్ ప్రిన్సిపాల్ డి. వెంకటేశ్వర్లు, మాజీ కార్పొరేటర్ రుదావత్ రమాదేవి, చల్లా రామకృష్ణారెడ్డి, శ్రీకళారెడ్డి, పెంద్ర అంజయ్య, ఐ ఎన్ టీ యూ సీ నాయకులు విప్లవ్, నాగరాజు, ప్రసాద్ వీరితో పాటు పలువురు సర్పంచ్ లు , ఉప సర్పంచ్ లు , ఎంపీటీసీలు, ఇతర ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృత్యు వాత



**పిసిడబ్ల్యూ న్యూస్/హనుమకొండ జిల్లా స్టాపర్:** కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న కేయూ ఎక్స్ రోడ్డు వద్ద ఈ నెల 24/01/2024 వరోజు రాత్రి సుమారు 10:30గంటల సమయంలో ఒక గుర్తు తెలియని వాహనం ఢీకొని దుప్పటి మునీందర్ అను వ్యక్తి మృతి చెందిన సంఘటన కే యూ సి పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం మృతుడు ఇతర రాష్ట్రాల నుండి వచ్చే లారీ లకు గైడ్ గా వ్యవహారిస్తూ జీవనం సాగిస్తున్నాడని, ఈ క్రమంలో అతడు కేయూ ఎక్స్ రోడ్డు వద్దకు రాగ రాత్రి చీకటి సమయంలో గుర్తు తెలియని వాహనం తగిలి అతడు అక్కడే రోడ్డు మీద పడిపోగా స్థానికులు గమనించి అతడిని 108 నందు ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా అతడు చికిత్స పొందుతూ గురువారం 25/01/2024 సాయంత్రం 4:00గంటలకు మృతి చెందాడని డాక్టర్స్ తెలిపారు. మృతుని కుమారుడైన దుప్పటి జీవన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కే యూ సి పోలీసులు కేసు నమోదు చేసి, శవ పంచనామా నిర్వహించడం జరిగింది. కాగా మృతునికి ఇద్దరు కుమారులు ఒక కుమార్తె కలరు. ఈ సందర్భంగా కే యూ సి ఇన్స్పెక్టర్ అబ్బయ్య గారు మాట్లాడుతూ ప్రజలు రోడ్డు ప్రమాదాల పట్ల జాగ్రత్తగా ఉండాలని రోడ్డు దాటేటపుడు అన్నీ వైపులా చూసుకుని రోడ్డు దాటాలని, వాహన దారులు సైతం జాగ్రత్తగా వాహనాలు నడపాలని ఎట్టి పరస్థితుల్లో కూడా మద్యం సేవించి వాహనం నడపరాదని హెచ్చరించారు.

# ఏబీవీపీ సుల్తానాబాద్ నగర్ శాఖ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ




**పిసిడబ్ల్యూ న్యూస్/పెద్దపల్లి జిల్లా. సుల్తానాబాద్:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ సుల్తానాబాద్ నగర శాఖ ఆధ్వర్యంలో 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగ నగర కార్యదర్శి అమరగొని శ్రీనివాస్ మాట్లాడుతూ ముందుగా అందరికీ 75వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్వరాజ్యం నుండి సురాజ్యం దాకా ఏడున్నర దశాబ్దాల ప్రస్థానంలో ఎన్ని ఆటుపోట్లు సంభవించినా తడబడుకుంటూనైనా నిలబడ్డాంకానీ, సార్వభౌమాధికారాన్ని మన పక్క దేశాల్లో లాగా తాకట్టు పెట్టి తలవంచలేము అన్నారు. ఆర్టికల్ 370 దారుణాలను, ఎమర్జెన్సీ చీకట్లను, సంతుష్టీకరణ రాజకీయాలను అనుభవించినారాజ్యాంగ స్ఫూర్తితో ప్రేరణ పొందిన ప్రజా చైతన్యంతో ప్రజాస్వామ్యయుతంగా గెలుపొంది గణతంత్రాన్ని నిలబెట్టుకున్నాం అన్నారు. ప్రపంచంలో రోజు రోజుకు పెరుగుతున్న నియంతృత్వ ధోరణి, సామ్రాజ్యవాదం, విస్తరణవాదం, మత చాందాసవాదాలతో చిన్నాభిన్నమైన దేశాలు తమ ఉనికిని కోల్పోతూ నిర్వీర్యమవుతున్న నేటి కాలంలో మూడో ప్రపంచ దేశంగా కన్ను తెరిచిన నాటి నుండి మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థ గా అవతరించబోతున్న మన జనస్వామ్య భారత్ విజయం వెనక ఉంది రాజ్యాంగ కర్తల దిశా నిర్దేశమే జన భారతం నవ భారతంగా మారుతున్న ప్రస్తుత సమయంలో బాధ్యతలు నిర్వర్తిస్తూ హక్కుల సాధనకై ప్రజాస్వామిక పంథాలో ఉద్యమించే నాయకత్వానికి పెద్దపీట వేస్తూ గణతంత్ర భారత్ ను ఘనమైన భారత్ గా మరల్చడంలో క్రియాశీల పౌరుడుగా పౌరురాలుగా మన వంతు పాత్రను స్వాభిమానంతో పోషిద్దాంఅని అన్నారు. స్వయం స్వావలంబన వైపు పయనిద్దాం అని పంక్తిలో చివరి వ్యక్తి వరకు సంక్షేమ ఫలాలు లభించే సురాజ్యాన్ని స్థాపిద్దాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ రాసురి ప్రవీణ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వేల్పుల నాగచంద్ర, సుల్తానాబాద్ నగర కార్యదర్శి శ్రీనివాస్, వినయ్, రాహుల్, ప్రితం, నవదీప్, సిధార్థ, రాజుకుమార్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**- ఉత్సాహభరితంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు**

**- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్ సిక్తా పట్నాయక్**



**పిసిడబ్ల్యూ న్యూస్/హనుమకొండ జిల్లా స్టాపర్:** 75వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం హనుమకొండ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి, వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాతో కలిసి పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని గురించి వివరిస్తూ కీలకోపన్యాసం చేశారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జి డబ్ల్యూఎంసి కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా , అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, మహేందర్ జీ, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, వరంగల్ సెంట్రల్ జోన్ డిసిపి ఎం. ఏ. బారీ, ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు, పుర ప్రముఖులు కలెక్టర్ ను కలిసి పరస్పరం గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధులకు శాలువాలతో సన్మానించారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు కలెక్టర్ సిక్తా పట్నాయక్, పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, మహేందర్ జీ ప్రశంసాపత్రాలు బహూకరించారు. రిపబ్లిక్ డే వేడుకల సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. ఎదనిండా దేశభక్తి భావాన్ని నింపుకొని పలు గీతాలకు తమ ప్రదర్శనలతో గణతంత్ర దినోత్సవ వేడుకలకు వన్నెలద్దారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన విద్యార్థులు అద్భుతంగా నృత్యాలను ప్రదర్శించి ఔరా అనిపించారు. వివిధ పాఠశాలల విద్యార్థులు ఏకరూప దుస్తులు ధరించి తమ అభినయంతో అలరింపజేశారు. చిన్నారులను కలెక్టర్ తో పాటు ఇతర అతిథులు, జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు. అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. అంతకుముందు కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని మహాత్మా గాంధీ, డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ ల చిత్రపటాలకు పూలమాలలు వేసిన అనంతరం త్రివర్ణపతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిక్తా పట్నాయక్ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలను తెలియజేశారు. ఈసందర్భంగా పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. వివిధ పాఠశాలల విద్యార్థులకు నోట్ బుక్స్ ను అందజేశారు . ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, మహేందర్ జీ, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర వేడుకలు



**పిసిడబ్ల్యూ న్యూస్/హనుమకొండ జిల్లా స్టాపర్:** భిన్నత్వంలో ఏకత్వమే మన భారతదేశ విధానమని మాజీ డిసిసిబి ఛైర్మన్ జంగా రాఘవరెడ్డి అన్నారు. శుక్రవారం75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని గ్రేటర్ వరంగల్ హంటర్ రోడ్డులోని కాంగ్రెస్ కార్యాలయంలో శుక్రవారండిసిసిబి మాజీ ఛైర్మన్ రాఘవరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజాస్వామిక పాలన ద్వారానే రాజ్యాంగం ఆశించిన లక్ష్యాలు అన్ని వర్గాల ప్రజలకు అందుతాయని అన్నారు. స్వేచ్ఛా, స్వాతంత్ర్యం, సౌభ్రాతృత్వంతో పాటు అందరికీ న్యాయం అందాలనే మన భారత రాజ్యాంగ స్ఫూర్తి ఇప్పటికీ, ఎప్పటికీ ప్రపంచ దేశాలకు మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు స్వేచ్ఛ స్వతంత్రం లేదని ఈ సందర్భంగా తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక స్వేచ్ఛ స్వతంత్రం తెలంగాణ రాష్ట్ర ప్రజలకు వచ్చిందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య పాలనకు పత్రికలు మార్గదర్శకం కావాలి

**- పిసిడబ్ల్యూ న్యూస్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన టీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి**



**పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి/ఖమ్మం:** ప్రజాస్వామ్య పాలనకు పత్రికలు దిక్సూచిగా మారి మార్గదర్శకం కావాలని టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి అన్నారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కొత్త పుంతలు తొక్కుతున్న నేటి రోజుల్లో పత్రికా వ్యవస్థ కాలానుగుణంగా మార్పు చెంది ప్రజలకు సంపూర్ణ స్వేచ్ఛను, సమానత్వాన్ని, లౌకికత్వాన్ని, న్యాయాన్ని పూర్తిస్థాయిలో అందేంతవరకు కృషి చేయాలని అన్నారు. 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఖమ్మం ప్రెస్ క్లబ్ జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం అనంతరం "పిసిడబ్ల్యూ న్యూస్ స్టాప్ రిపోర్టర్ కూరపాటి నరేష్" అందించిన పిసిడబ్ల్యూ న్యూస్ క్యాలెండర్ ను చిర్రా రవి జర్నలిస్టుల సమక్ష ంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గతంలో పత్రికా వ్యవస్థకు నేటి వార్త ప్రపంచానికి గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయని తెలిపారు. నాడు ఇంటికి వచ్చే పత్రిక ద్వారానే దైనందని సమాచారాన్ని తెలుసుకునే వారమని, నేడు అలాంటి పరిస్థితి లేకుండా పోయిందని పేర్కొన్నారు. చేతిలో ఇమిడి ఉన్న సెల్ ఫోన్ ద్వారా అనేక కబుర్లను నిమిషాల వ్యాధిలోని తెలుసుకోగలుగుతున్నామని గుర్తు చేశారు. పత్రికా వ్యవస్థలోను సమూలమైన మార్పులు తీసుకు రావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలిపారు. పత్రికలు తెరచి చూసే సమయంలేని ఈ రోజుల్లో డిజిటల్ వ్యవస్థ అవసరం ఉందని ఈ దిశగా పత్రికారంగం అడుగులు వేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు శెట్టి విజేత, ఉపేందర్, టీఎస్ చక్రవర్తి, నగర ప్రధాన కార్యదర్శి అమరవరపు కోటేశ్వరావు, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డి, నగర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు యలమందల జగదీష్, కరీస అశోక్, శ్రీధర్ శాస్త్రి, జిల్లా కమిటీ సభ్యులు, నగర నాయకులు వి. వెంకటకృష్ణారావు, వెంపటి నాయుడు, వి. సంతోష్, పానకాలరావు, రామకృష్ణ, పులి శ్రీను, రోజా, మందుల వెంకటేశ్వర్లు, అంతోటి శ్రీనివాస్, అప్పారావు, తిరుపతిరావు, డీసీఎన్ శ్రీను, ఎస్.డి యాదగిరి, మురళి, నల్లమోతు శ్రీను, మోహన్, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర వేడుకలు



**పిసిడబ్ల్యూ న్యూస్/హనుమకొండ జిల్లా స్టాపర్:** హనుమకొండ జిల్లా కాజీపేట 47వ డివిజన్‌లోని, పోచమ్మ గుడి గుట్టపైన 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని, కాంగ్రెస్ యువ నాయకులు దువ్వ వీర వెంకటరాజులు ఆధ్వర్యంలో శుక్రవారం గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యువ నేత విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చిన్నారుల నృత్య ప్రదర్శన ఆకట్టుకున్నాయి. గణతంత్ర పండుగ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం యువ నేత విష్ణువర్ధన్ రెడ్డి, యువ నాయకులు దువ్వ వీర వెంకటరాజులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రవీందర్ రెడ్డి, యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ పథకాన్ని ఆవిష్కరించిన సర్పంచ్ జంగిలి హరిప్రసాద్




**పిసిడబ్ల్యూ న్యూస్/కురవి:** 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా గుండ్రాతి మడుగు గ్రామ పంచాయితీ లో జాతీయ పథకాన్ని ఆవిష్కరించిన గ్రామ సర్పంచ్ జంగిలి హరిప్రసాద్ రైతు వేదికలో, అంగన్వాడి సెంటర్లలో, ప్రాథమిక పాఠశాల , ఉన్నత పాఠశాలలో జెండా ఆవిష్కరణలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆటల పోటీలు, సాంస్కృతిక పోటీలలో గెలుపొందిన పిల్లలకు సర్పంచ్ చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరిగినది. గ్రామ కార్యదర్శి రాము, వార్డ్ మెంబెర్స్ రాంబాబు, భవాని ఉపేందర్, జాఫర్ ఖాన్, రాజు, బౌసింగ్, గ్రామ పెద్దలు అనిల్ రెడ్డి, సోమనరసింహ రెడ్డి, రవీందర్ రెడ్డి, పత్తి వెంకన్న, బస్వ శ్రీను, లక్ష్మణ్, శేకర్, ఉమ శంకర్, ఉపేందర్, వెంకట చారి, నాగేశ్వర రావు, శ్రీను, సురేష్, సందీప్, దేవేందర్, విజయ్, అక్షయ్, ప్రాథమిక ,ఉన్నత పాఠశాలల సిబ్బంది ప్రధానోపాధ్యాయులు ఎల్లయ్య, జనయ్య, అంగన్వాడీ టీచర్స్ సులోచన, జ్యోతి, రాజేశ్వరి, ఐకేపీ సి.ఏ లు ఉపేంద్ర, దేవిక, ఆశలు వెంకటలక్ష్మి ,తిరుపమ్మ, గ్రామపంచాయతీ సిబ్బంది పున్నయ్య, వెంకన్న, లింగమ్మ, వెంకటలక్ష్మి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉత్తమ సామాజిక వేత్తగా ఇ.వి. శ్రీనివాస్ రావు



**పిసిడబ్ల్యూ న్యూస్/హనుమకొండ జిల్లా స్టాపర్:** హనుమకొండ జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో శుక్రవారం జరిగిన 75 వ గణతంత్ర దినోత్సవ వేడుక లో హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి , కమీషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ జా చేతుల మీదుగా బెస్ట్ సామాజిక వేత్త గా ఇ. వి. శ్రీనివాస్ రావు ప్రశంసా పత్రం స్వీకరించారు. ఈ సందర్భంగా ఇ. వి. మాట్లాడుతూ ప్రశంసా పత్రం ద్వారా మరింత బాధ్యత పెరిగిందని అందరి సహకారంతో సమాజ సేవలో ముందుంటానని తెలిపారు.

# 75వ గణతంత్ర దినోత్సవం

**పిసిడబ్ల్యూ న్యూస్/నడికూడ:** వెంకటేశ్వర్లపల్లి గ్రామంలో 75వ గణతంత్ర దినోత్సవ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ గ్రామ యూత్ అధ్యక్షులు పెగడ అనిల్ సమక్షంలో జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా గ్రామ కమిటీ అధ్యక్షులు యరా రఘు ప్రధాన కార్యదర్శి సమ్మిరెడ్డి కార్యదర్శి అంకుశవాలి వర్కింగ్ ప్రెసిడెంట్ పెగడ విష్ణు సీనియర్ నాయకులు అరుకల అంజిరెడ్డి, రామస్వామి, మండల కార్యాదర్శి గాజుల నాగరాజు, మైనార్టీ సెల్ మండల కార్యదర్శి అజిత్, పెగడ అజయ్ మరియు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.



# తానే డ్రైవరై.. బస్సు నడిపి..!

**-బస్ స్టేషన్‌లో ఎమ్మెల్యే సందడి!**

**-ఏడు నూతన బస్సులు ప్రారంభోత్సవం!**







**పిసిడబ్ల్యూ న్యూస్/పరకాల:** పరకాల ఆర్టిసి డిపోకు వచ్చిన ఏడు నూతన బస్సుల ప్రారంభోత్సవం శుక్రవారం సందడిగా జరిగింది. ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి తానే డ్రైవరై బస్సు నడిపారు. ఈ సంఘటన స్థానిక బస్ స్టేషన్ లో సంభ్ర మాశ్చ ర్యాలకు గురిచేసింది. బస్ స్టేషన్ నుంచి ఎల్ఐసి వరకు బస్సు నడిపి తిరిగి బస్ స్టేషన్ కు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బస్సు నడపడం తనకు సంతోషాన్ని కలిగించిందని హర్ష వ్యక్తం చేశారు. అంతేకాదు మరి కొద్ది రోజుల్లో గతంలో పరకాల డిపో ఏ విధంగా ఉండెనో మళ్ళీ పూర్వ వైభవం డిపో నీ చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్, ఆర్టీసీ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు.

# 75వ గణతంత్ర దినోత్సవం



**పిసిడబ్ల్యూ న్యూస్/పరకాల:** హనుమకొండ జిల్లా పరకాలలో వీధి విక్రయ పండ్ల బండ్ల వ్యాపార సంఘము అద్వర్యములో 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎగరవేసి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మన దేశంలో కులాలకు మతాలకు అతీతంగా పేద ధనిక భేదం లేకుండా ఈ గణతంత్ర దినోత్సవాన్ని జరుపు కుంటున్నామని వారు అన్నారు. అంతేకాదు స్వతంత్రం కోసం పోరాటం చేసిన స్వతంత్ర సమరయోధులకు నివాళులర్పించారు.

## పరకాల కొత్త మున్సిపల్ కార్యాలయంలో 75వ గణతంత్ర దినోత్సవం



**పిసిడబ్ల్యూ న్యూస్/పరకాల:** కొత్త మున్సిపల్ కార్యాలయంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్న పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీ సోదా అనిత రామకృష్ణ ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి గారు , మున్సిపల్ కమిషనర్ శేష ఆంజనేయ స్వామి గారు, మున్సిపల్ కౌన్సిలర్స్, వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు**





**పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి/ఖమ్మం:** గణతంత్ర దినోత్సవ వేడుకలు ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు అట్టహసంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి టి యు డబ్ల్యూ జే (టి జే ఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దేశ నిర్మాణం కోసం అనేకమంది త్యాగదనులు వారు చేసిన త్యాగాల ఫలితంగా నేడు స్వేచ్ఛగా జీవించగలుగుతున్నామని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం యావత్ ప్రపంచానికి మార్గదర్శకంగా ఉందని, అటువంటి మహనీయులు చూపిన మార్గం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని కొనియాడారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు శెట్టి విజేత, ఉపేందర్, టీఎస్ చక్రవర్తి, నగర ప్రధాన కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొర కొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డి, నగర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు యలమందల జగదీష్, అశోక్, శ్రీధర్ శాస్త్రి, జిల్లా కమిటీ సభ్యులు, నగర నాయకులు వి. వెంకటకృష్ణారావు, వెంపటి నాయుడు, వి .సంతోష్, పానకాలరావు, పులి శ్రీను, రోజా, మందుల వెంకటేశ్వర్లు, తెలుగు ప్రభ శ్రీనివాస్, అప్పారావు, పి సి డబ్ల్యూ నరేష్, తిరుపతిరావు, డీసీఎన్ శ్రీను, ఎస్ డి యాదగిరి, మురళి, నల్లమోతు శ్రీను, మోహన్, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ జెండాను ఆవిష్కరించిన కార్పొరేటర్ జక్కుల





**పీసీడబ్ల్యూ న్యూస్/హనుమకొండ జిల్లా స్టాపర్:** శుక్రవారం కాజీపేట పట్టణం, 62వ డివిజన్ లో పలు కాలనీ పెద్దల, పలు యూత్, మహిళ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాటుచేసిన గణతంత్ర దినోత్సవం వేడుకలలో ముఖ్య అతిథిగా 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా కాజీపేట పట్టణ ప్రజలకు మరియు 62వ డివిజన్ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐయినవోలు రాధాకృష్ణశర్మ, సాయికృష్ణశర్మ, బోంద్యాల్, యాసీన్, రేవంత్, రవికుమార్, కిరణ్, రవి, సోమిడి ప్రభుత్వ హై స్కూల్, ప్రైమరీ స్కూల్ స్టాఫ్ సభ్యులు, భరత్ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు, శ్వేతార్క గణపతి దేవాలయంలో, కాకతీయ యూత్ అసోసియేషన్ సభ్యులు, వాటర్ ట్యాంక్ మున్సిపల్ డిపార్ట్మెంట్ సభ్యులు, మెప్మా సభ్యులు, వైయస్సార్ నగర్ ఎస్సీ కాలనీ వాసులు, రెహ్మత్ నగర్ కాలనీవాసులు, మున్సిపాలిటీ డిపార్ట్మెంట్ సభ్యులు, ఆర్.పి.లు, యూత్ సభ్యులు, కాలనీ పెద్దలు, లవన్, శ్యాం, రాజు, బొక్క శీను, రాజు, పాపి, ప్రమీల, బాల, శ్రీలత, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

# గర్రెపల్లిలో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన సర్పంచ్





**పిసిడబ్ల్యూ న్యూస్/పెద్దపల్లి జిల్లా/ సుల్తానాబాద్:** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలంలోని గర్రెపల్లి గ్రామంలో నూతనంగా 20 లక్షల రూపాయలతో అధునాతన అంగులతో నిర్మాణం చేపట్టిన గ్రామపంచాయతీ భవనాన్ని సుల్తానాబాద్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు వీరగోని సుజాత రమేష్ గౌడ్ ప్రారంభించారు. శుక్రవారం గ్రామపంచాయతీ భవనాన్ని పూజా కార్యక్రమాలతో ప్రారంభించిన అనంతరం కార్యాలయంలో సర్పంచ్ సాంబార్ తో పాటు కార్యదర్శి కార్యాలయం సమావేశ మందిరం సిబ్బంది కూర్చుండు గదులను ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పాత గ్రామపంచాయతీ పూర్తిగా శిథిలావస్థకు చేరుకుందని నూతనంగా గ్రామపంచాయతీ నిర్మాణం చేపట్టామన్నారు. గ్రామంలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ జూపల్లి సందీప్ రావు, వైస్ చైర్మన్ దీకొండ శ్రీనివాస్,ఎంపీటీసీ పులి అనూష, మాజీ ఎంపీటీసీ సమిండ్ల శ్రీనివాస రావు, మాజీ సర్పంచ్ పడాల అజయ్ గౌడ్, మాజీ ఎంపిటిసి పులి వెంకటేశం, గ్రామపంచాయతీ పాలకవర్గం, గ్రామ పెద్దలు కుందేళ్ల శ్రీనివాస్, గర్రెపల్లి సంపత్, తంగేళ్ల శ్రీనివాస్,సముద్రాల రాజు, ఆవుల నరేష్,లంక దాసరి బాబు, పున్న సంపత్, పులి సంపత్, దీకొండ కొమురెల్లి, అన్ని కుల సంఘాల అధ్యక్షులు, గ్రామ యువకులు, ప్రజలు పాల్గొనడం జరిగింది.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడతాయి

**- సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్**

**పిసిడబ్ల్యూ న్యూస్/పెద్దపల్లి జిల్లా/సుల్తానాబాద్:** క్రీడలు మానసికంగా, శారీరిక ఉల్లాసానికి ఫిట్నెస్ గా ఉండడానికి ఎంతగానో దోహదపడతాయని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ పేర్కొన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం లో మున్సిపల్ స్టాఫ్, సానిటేషన్ స్టాప్ కి ఏర్పాటుచేసిన క్రికెట్ మ్యాచ్ ను మున్సిపల్ కమిషనర్ తొలిత టాస్ వేసి మ్యాచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు బ్యాటింగ్, బౌలింగ్ తో ఆకట్టుకున్నారు.ఎంతో ఉల్లాసంగా జరిగిన రెండు జట్టులలో ఒకటి ఆఫీస్ స్టాఫ్ రెండవది సానిటేషన్ స్టాప్ గెలిచి సమఉజ్జీలుగా నిలిచారు.ఈ సందర్భంగా గెలిచిన ఇరు టీములను మున్సిపల్ కమిషనర్ కమిషనర్ అభినందించి వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్, మున్సిపల్ మేనేజర్ అలీముద్దీన్, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్,రెండు జట్ల కెప్టెన్స్ క్రాంతి కుమార్ , శ్రావణ్ కుమార్, జట్టు సభ్యులు పాల్గొన్నారు.



# గ్రీన్ వుడ్ పాఠశాలలో ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ సంబరాలు





**పిసిడబ్ల్యూ న్యూస్/వరంగల్:** నగరంలోని హంటర్ రోడ్‌లో ఉన్న గ్రీన్ వుడ్ పాఠశాలలో 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి పాఠశాల డైరెక్టర్లు డాక్టర్ జి. భరద్వాజ నాయుడు, మరియు చల్లా ధర్మారెడ్డి జాతీయ పథకాన్ని ఆవిష్కరించి భారత రాజ్యాంగం యొక్క ప్రాధాన్యతను వివరిస్తూ ప్రతి ఒక్కరు రాజ్యాంగం పట్ల గౌరవాన్ని కలిగి ఉండాలని నవభారత నిర్మాతలుగా విద్యార్థులు దేశం కోసం తమ తమ విధులను సక్రమంగా నిర్వహిస్తూ హక్కులను దుర్వినియోగం చేయకుండా దేశం పట్ల నిబద్ధత ఉండాలని వారు మాట్లాడారు. విద్యార్థులు రకరకాల సాంస్కృతిక కార్యక్రమాలను అద్భుతంగా ప్రదర్శించి అందరిని ఆకట్టుకున్నారు. ఎన్.సి.సి విద్యార్థులు నిర్వహించిన పెరేడ్, పిరమిడ్స్ ఆహుతులను విశేషంగా ఆకర్షించి అలరించాయి. ఈ గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని నిర్వహించిన క్రీడలు, వ్యక్తిత్వ, వ్యాసరచన పాటల పోటీలలో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచి విద్యార్థులకు డైరెక్టర్లు బహుమతి ప్రధానం చేసి విద్యార్థులను అభినందించారు. పిల్లలందరికీ మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో జి.ఎం. ప్రభు కుమార్, ప్రధానోపాధ్యాయురాలు మంజులాదేవి, వైస్ ప్రిన్సిపాల్ మహేందర్, ఏసిఓలు శ్రీకాంత్, హర్షవర్ధన్, రుమానా, ఏ.ఓ. మురళి, హెచ్. ఆర్. వాసు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జెండా ఎగరవేసిన సర్పంచ్



**పిసిడబ్ల్యూ న్యూస్/కమలాపూర్:** 75వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా కమలాపూర్ మండలం గోపాలపురం గ్రామం లొ వక్కల రాజు ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం వేడుక సందర్భంగా గ్రామ సర్పంచ్ గోపాల్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం దేశ రాజ్యాంగ కర్త డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఫోటోకు పూల మాల వేసి నివాళు లు అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో భారతదేశం ముందు వరుసలో ఉండడానికి ఎంతో కృషి చేశారు భారత రాజ్యాంగం అమలు అందరూ కృషి చేయాలి అంబేద్కర్ రాసిన రాజ్యాంగంతోనే అన్ని వర్గాల ప్రజలకు హక్కులు కలిగివున్నదని పేర్కొన్నారు భారతదేశం గణతంత్ర రాజ్యాంగం మారడానికి సూచించే ముఖ్యమైన రోజు దేశ రాజ్యాంగం మరియు అది ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రజాస్వామ్యం లౌకికవాదం. ఐక్యత వంటి విలువలను జరుపుకునే రోజే గణతంత్ర దినోత్సవం ఈరోజు దేశంలో కుల మత బేధాలు లేకుండా ఈ దేశంలో ఈ గణతంత్ర వేడుకలు జరుపుకోవడం విశేషం ఈకార్యక్రమంలొ గ్రామ ప్రజలు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# చట్టసభలలో బిసి వాటాతోనే నిజమైన గణతంత్ర దేశం

**- హిందూ బిసి మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర్లు**



**పిసిడబ్ల్యూ న్యూస్/మేడ్చల్ జిల్లా:** భారతదేశంలో 60 శాతం ఉన్న బి.సి లకు చట్టసభల్లో వాటా లేకపోవడంవల్లనే అభివృద్ధికి దూరమవుతున్నారని, బి.సి లకు చట్టసభల్లో వాటా ద్వారానే నిజమైన గంతంత్రం దేశంగా మారుతుందని హిందూ బి.సి. మహాసభ వ్యవస్థాపక అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర్లు అన్నారు. శుక్రవారం హిందూ బీసీ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దుబ్బకోటి ఆంజనేయులు అధ్యక్షతన మేడ్చల్ జిల్లా శ్రీరంగవరం మండలం జాంబవంతుని చౌరస్తాలో జరిగిన గణతంత్ర వేడుకల్లో ఆయన పాల్గొని జెండా ఎగురవేసి మాట్లాడారు. మహనీయులు డాక్టర్ బి ఆర్ అంబేత్కర్ అవిశ్రాంత కృషితో ఒక గొప్ప రాజ్యాంగాన్ని అందించినప్పటికి పార్లమెంట్ లోని ఆధిపత్య కులాలు సవరణల పేరిట ప్రజలకు మేలు చేయగల అనేక అంశాలను తొలగిస్తున్నారని అన్నారు. "చట్టసభలలో బీసీ వాటా" రాజ్యాంగంలో పొందుపరుచాలనే అంబేత్కర్ ఆలోచన నేటికీ సాధ్యం కాలేదన్నారు. చట్టసభల్లో బీసీ వాటా తోనే రాజ్యాంగం సంపూర్ణమౌతుందని, దేశం నిజమైన ప్రజాస్వామ్య, గణ తంత్ర దేశంగా వర్ధిల్లుతుందని ఆయన అన్నారు. మనువాద శక్తులు దేశాన్ని వెన్నక్కి తీసుకెళ్లడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని, దాంట్లో భాగంగానే రాజ్యాంగంపై దాడి చేస్తున్నారని, ప్రస్తుత రాజ్యాంగాన్ని కాపాడుకోవడాంతో పాటు చట్టసభలలో బీసీ వాటాను రాజ్యాంగంలో చేర్చుకోవడానికి పోరాడాలని పిలుపునిచ్చారు.హిందూ బీసీ మహాసభ రాష్ట్ర కమిటీ నాయకులు పంతుల మల్లయ్య, కొంగర నరహరి, కె విజయ్ కుమార్, బత్తుల రామనర్సయ్య, శ్రీ రంగవరం గ్రామ సీపీఐ నాయకులు దుబ్బకోటి రాజయ్య, బొర్రా ఎల్లేశ్, దాది శంకరయ్య, దాది భిక్షపతి, ముత్యంగారి నరహరి, అశంగారి నర్సిహ్మా, కోటంగారి రఘు, దాది ప్రవీణ్, దుబ్బకోటి పూర్ణచందర్, పడమటి గంగారాం, కోటంగారి శేఖర్, దుబ్బకోటి సాయి, పొలం ప్రేమ్, యాట ప్రవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవం



**పిసిడబ్ల్యూ న్యూస్/పరకాల:** పరకాలలో శ్రీ కుంకుమేశ్వర గుడి పక్కన ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వారు 75వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీ సోదా అనిత రామకృష్ణ మాట్లాడుతూ పేదరికం పోవాలంటే ఉన్నత చదువులు చదువుకొని తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరును సంపాదించి సమాజంలో మీ వంతు ఇతరులకు సహాయ సహకారాలు అందిస్తూ ఈ దేశాన్ని ముందుకు నడపాలని ఈ దేశానికి కాబోయే పౌరులు మీరేనని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ పాలకుర్తి గోపి, కౌన్సిలర్స్ నల్లెల్ల జ్యోతి అనిల్, పసుల లావణ్య రమేష్, శనిగారపు రజిని నవీన్, కో ఆప్షన్ మెంబర్ ముఫీనా ఫాతిమా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేందర్ సార్, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.